


నేటి దినపత్రిక

# ఉత్తరాంధ్ర సూర్య

బుధవారం
2-4-2025
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## చోడవరంలో బాలిక హత్య కేసు

# నిందితుడికి మరణ శిక్ష



- చోడవరం కోర్టు సంచలన తీర్పు
- 2015లో సంచలనమైన ఏడేళ్ల చిన్నారి హత్యోదంతం
- తొలిసారి కోర్టు చరిత్రలోనే ఉరి శిక్ష విధింపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :**ఇటీవల కాలంలో మరణ శిక్షలు..ఉరి శిక్షలు తీర్పులు పెద్దగా న్యాయ స్థానాల నుంచి వినిపించడం లేదు. కానీ ఉమ్మడి విశాఖ జిల్లాలోని చోడవరం కోర్టు మాత్రం మరణ శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ తీర్పు స్థానికంగా సంచలనమైంది. న్యాయవాదులు, పోలీసులు అందించిన వివరాల మేరకు 2015లో ఏడేళ్ల బాలికను బీరు సీసాతో నిందితుడు గొంతుకోసి హత్య చేశాడు. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం అతనిపై నేరం రుజువు కావడంతో మంగళవారం న్యాయస్థానం నిందితుడికి మరణ శిక్ష విధించింది. చోడవరం కోర్టు చరిత్రలో మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరిచండం ఇదే ప్రథమంగా చెప్పుకుంటున్నారు.

పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన చిన్నారి వేపాడు దివ్య హత్య కేసులో న్యాయంస్థానం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడు శేఖర్‌ను దోషిగా చోడవరం న్యాయమూర్తి ప్రకటించి.. మరణశిక్ష ను ఖరారు చేశారు. దేవరాపల్లికి చెందిన శేఖర్(31)కు మరణశిక్ష విధిస్తూ 9వ అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ ఈ మేరకు తీర్పు వెలువరించారు. నిందితుడు శేఖర్‌కు దివ్య కుటుంబంతో గొడవలు ఉన్నాయి. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు స్కూల్‌కి వెళ్లి వస్తున్న బాలికకు (తరువాయి 2వ పేజీలో)

## ఎంవీపీ, మిథిలాపురి కాలనీలను ధీటుగా

# జీఎస్ అగ్రహారం లే అవుట్



- 9 ఏళ్ల సమస్యకు పరిష్కారం
- ఎమ్మెల్యే గంటా

**ఆనందపురం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :** ఎం.వి.పి. కాలనీ, మధురవాడ మిథిలాపురి లే అవుట్ లకు ధీటుగా మండలంలోని రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారం లే అవుట్ ను అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఫల సాయాన్ని సైతం వదులుకుని 245 ఎకరాల భూములిచ్చిన రైతుల 9 ఏళ్ల ఎదురు చూపులకు తెర పడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో రైతులు, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైవే నుంచి లే అవుట్ కు 80 అడుగుల రోడ్డును నిర్మించాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్ల క్రితం భూములు ఇచ్చి దాని ద్వారా రావాల్సిన లబ్ధి కోసం ఓపికగా ఎదురుచూస్తున్న రైతులకు మరింత లాభం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి. నారాయణ తనకు చెప్పారన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి అనేక అత్యున్నత సంస్థలు విశాఖకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివేదన స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్ లో ల్యాండ్ పూలింగ్ చేసినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించేలా రైతులకు త్వరితగతిన స్థలాలను అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హయంలో సమస్యను గాలికి వదిలేసిన నేపథ్యంలో తక్షణమే సర్టిఫికెట్లు జారీ (తరువాయి 2వ పేజీలో)

## అనకాపల్లి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే

# 'నవోదయం 2.0' ఉద్దేశ్యం: కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :** అనకాపల్లి జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో సమూలంగా నటు సారాను నిర్మూలించాల ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై పోలీస్, అటవీ, పంచాయతి రాజ్, గిరిజన శాఖ లతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింద న్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అనకాపల్లి జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో (తరువాయి 2వ పేజీలో)

## 19న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం



**విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నిర్ణయించుటకు గానూ 2025 ఏప్రిల్ 19వ తేదీన ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ తెలి పారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## వైసీపీ కార్పొరేటర్లను

# ప్రలోభాలకు గురి చేస్తున్నారు

## గుడివాడ అమర్‌నాథ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 1, మేజర్‌న్యూస్ :** కూటమికి బలం లేకపోయినా మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి.. వైసీపీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నేతలు ధర్మశ్రీ, కేకే రాజు, దేవన్ రెడ్డి, చింతలపూడి, రవి రెడ్డి, పేడాడ రమణి కుమారి, మొదలగు వైసీపీ నాయకులను తీసుకుని వెళ్లి కలెక్టర్‌కు (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# నిందితుడికి మరణశిక్ష

మాయమాటలు చెప్పి తన వెంట తీసుకెళ్లాడు. బిళ్లలమెట్ల రిజర్వాయర్ వద్దకు తీసుకెళ్లి బీర్ బాటిల్‌తో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన అప్పట్లో తెలుగు రాష్ట్రాలలో కలకలం రేపింది. కుటుంబ వివాదాల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందన్న సంగతి తెలీకపోవడంతో పోలీసులు చాలా కాలం నిందితుని కోసం శ్రమించాల్సి ఉంది. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి శేఖరే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారించుకుని అరెస్ట్ చేశారు. సుదీర్ఘంగా విచారణ అనంతరం న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పు ఇచ్చింది. దీంతో బాలిక కుటుంబానికి న్యాయం జరిగిందని అంతా భావిస్తున్నారు.

# జీఎస్ అగ్రహారం లే అవుట్

చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన లే అవుట్ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ 2016 లో గృహ నిర్మాణం కోసం తీసుకున్న 245 ఎకరాల్లో 85 ఎకరాలను ప్రాథమికంగా 6 నుంచి 9 నెలల్లో లే అవుట్ వేసి రైతులకు కేటాయిస్తామని ప్రకటించారు. ఒకట్రెండు నెలల్లో ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. 25 ఎకరాల ఉన్న డి.ఫారం భూములకు 450 గజాల చొప్పున కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, సర్వే సవరణలు కూడా సరి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల తరపున రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ వర్మ, అగరపు దేముడు బాబు మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బన్ ప్లానర్ కీర్తి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 'నవోదయం 2.0' ఉద్దేశ్యం: కలెక్టర్ విజయ క్రిష్ణన్

ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ దృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0 పై ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి సిబ్బంది ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలను నియమించాలన్నారు నియమించ దంతోపాటు వారు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలను అవగాహన పరచాలన్నారు. నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయి కార్యాచరణ రూపొందించాలని సూచించారు, గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ముఖ్యంగా మహిళలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. జిల్లా లో ఐ డి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 21 గ్రామాలు, బి కేటగిరిలో 45 గ్రామాలు, సి కేటగిరిలో 85 గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు, ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఎమ్మార్వో అధ్యక్షతన నాటు సారా వల్ల దుష్ప్రభావాలపై సమావేశం నిర్వహించుకోవా లని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు, తదితర పనులతో ఉపాధి పొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందు కు సహకరించడం జరుగుతుందన్నారు. నాటు సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించే వారిపై ఇక పై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ. లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. కనుక ఈ నేరం చేసిన వారికి 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుంది. ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్ముకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై విస్తృతంగా చిన్న సైజు హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా.. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్పైన్ పోలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ అధికారి వి సుధీర్, జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్, జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్ ) మోహన్ రావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ శిరీషా, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు గురి చేస్తున్నారు

ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ విలేకరులతో మాట్లాడుతూ కూటమికి తగినంత బలం లేకపోయినా విశాఖ మేయర్ పై అవిశ్వాసం ప్రవేశపెట్టి అందులో గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి కార్పొరేటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కార్పొరేటర్ లో ఇంటికి పోలీసులు పంపి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని కార్పొరేటర్ల కుటుంబ సభ్యులను స్టేషన్ కి రావాలని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసులంటే టిడిపి కార్యకర్తలు కాదని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని హితవు పలికారు. పోలీసులు డ్యూటీ చేస్తున్నారా లేదా టిడిపికి ప్రైవేట్ సెక్యూరిటీలా పని చేస్తున్నారు మళ్ళీ వైఎస్ఆర్‌పి అధికారం లోకి వస్తుంది ఈ విషయం గుర్తుపెట్టుకోవాలి కొంతమంది పోలీసులు టిడిపి కార్యకర్తలా పని చేస్తానంటే కుదరదు పోలీసులు అంబేద్కర్ రాజ్యాంగం ఫాలో అవుతున్నారా లేక లోకేష్ రెడ్డి బుక్ రాజ్యాంగం ఫాలో అవుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. పాలకొల్లు రామానాయుడు లా కొంతమంది పోలీసులు పచ్చ చొక్కాలు వేసుకోవడం మంచిది అని ఆయన సలహాలు ఇచ్చారు. 99 ఏళ్లకు 1500 కోట్లు విలువైన భూములను అప్పనంగా కట్టపెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

# 147 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**(విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్)** విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్ పోస్టు వద్ద గంజాయితో కారు వదిలి, పరారైన నలుగురు నిందితులను అరెస్టు చేసి, 147 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 1న నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రామభద్రపురం పిఎస్ పరిధిలోని కొట్టక్కి చెక్ పోస్టు వద్ద ఫిబ్రవరి 10న రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా రామభద్రపురం వైపు డిఎల్ 8సి ఎపి 0153 నంబరుగల డస్టర్ కారులో వస్తున్న కొంతమంది వ్యక్తులు 100మీటర్ల ముందు పోలీసులను చూచి, డస్టరు కారును విడిచిపెట్టి, పరారయ్యారన్నారు. విడిచిపెట్టిన వాహనాన్ని తనిఖీ చేయగా కారులో 147కిలోల గంజాయి ఉన్నట్లుగా పోలీసులు గుర్తించి, పరారైన నిందితుల గురించి దర్యాప్తు చేసి, సాంకేతికత ఆధారంతో నిందితులను గుర్తించి, వారిలో నలుగురు నిందితులు (ఎ-2) ఆనందపురం మండలం దుక్కవానిపాలెం గ్రామానికి చెందిన భోగవిల్లి గోవిందరావు (20సం.లు) (ఎ-3) సగురుపల్లి అనిల్ కుమార్ (29సం.లు) (ఎ-4) బంక రామ సురేష్ (25సం.లు) (ఎ-5) ఎ.ఎస్.ఆర్.జిల్లా ముంచంగిపుట్టి మండలం కిలగడ గ్రామానికి చెందిన అంబిడి బాలరాజు (32సం.లు) అనే వారిని అరెస్టు చేసారన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా అనంతగిరి మండలం శివలింగాపురంకు చెందిన (ఎ-1) శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ (42సం.లు) గుర్తించామన్నారు. ఇతనిపై ఇప్పటికే ఎస్.కోట, విశాఖపట్నం సిటీ, అనంతగిరి, హుకుంపేట పోలీసు స్టేషన్లలో 8 గంజాయి కేసులు ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో గంజాయి వ్యాపారం ద్వారా కూడబెట్టిన రూ.2 కోట్ల ఆస్తులను కూడా అటాచ్ చేసామని, ప్రస్తుతం (ఎ-1) శెట్టి ఉమా మహేశ్వరరావు గంజాయి కేసులో అరెస్టుకాబడి జైలులో ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసిన, అక్రమ రవాణకు కారకులైన, మధ్యవర్తిత్వం వహించిన నిందితుల మిస్టరీ ఛేధించి, అరెస్టు చేసి, 147 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, డస్టరు కారును సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు, రామభద్రపురం కానిస్టేబుళ్ళు వై.రమేష్, ఎస్.రవి, ఎ.ధర్మారావు, పి.నాగార్జునలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

# కారుణ్య ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**బొబ్బిలి, ఏప్రిల్ 01: మేజర్ న్యూస్:** కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని బొబ్బిలి రూరల్ సి ఐ నారాయణ రావు అన్నారు. మంగళవారం సాయంత్రం కారుణ్యఫౌండేషన్ మరియు రోటరీ డిస్ట్రిక్ట్ చైర్ జె సి రాజు 50 వేల సొంతనిధులతో సమకూర్చిన 20 సిమెంట్ బెంచీలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొబ్బిలి రూరల్ పోలీస్ స్టేషన్ కు సమకూర్చిన సిమెంట్ బెంచెస్ ను నారాయణ రావు ప్రారంభించారుఈ సందర్భంగా సి ఐ నారాయణ రావు మాట్లాడుతూ కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు గిరిజన ప్రాంత యువతకు క్రీడా సామాగ్రిని సమకూర్చారని అలాగే రూరల్ పోలీస్ స్టేషన్ ఆధునీకరణ లో భాగంగా సోలార్ దీపాలు, కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు సమకూర్చి తన ఉదారతను చాటుకున్నారని అన్నారు. సమాజానికి సేవచేయాలన్న సామాజిక బాధ్యత,




స్పృహ కలిగి ఉండటం అభినందనీయమని అన్నారు జె సి రాజు మాట్లాడుతూ కొంతమంది విజ్ఞప్తి మేరకు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు చేయించామని వాటిని బొబ్బిలి రురల్ పోలీస్ స్టేషన్, సీతానగరం బస్ స్టాప్, పిరిడీ బస్ స్టాప్, అర్ బి పురం పోలీస్ స్టేషన్ ,జి టి వలస పంపిణీ చేశామన్నారు. ఇంతకుముందు రోటరీ ఆధ్వర్యంలో 60 బెంచీలు పంపిణీ చేశామని ఆ స్ఫూర్తి తోనే కారుణ్య సంస్థ 50 రూపాయలు వెచ్చించి బెంచెస్ ను పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో చందు, నూక రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంట పింఛన్ల పండుగ

**-సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత**



ఆమదాలవలస, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా ఉదయాన్నే ప్రతీ ఇంట పింఛన్ల పండగ నెలకొంటోందని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ 13వ వార్డులో పింఛన్ల పంపిణీలో మంగళవారం పాల్గొని లబ్ధిదారుల ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిసు_న్నారని చెప్పారు. అన్ని రంగాల ప్రజలకు సకాలంలో సంక్షేమంతో పాటు కనీస మౌళిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తమ్మినేని విద్యాసాగర్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం అండ

**-ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో డాక్టర్ సుధాకర్**



ఆమదాలవలస, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని శ్రీకాకుళం పార్లమెంటరీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చాపర సుధాకర్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో 17వ వార్డు పూజారిపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు


# పాలీసెట్ కు ఉచిత శిక్షణ




ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

పాలిసెట్ -2025 దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 3 నుంచి 28వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.గోపి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు చివరిగా పాలిసెట్ నమూనా పరీక్షను నిర్వహించబడునని తెలిపారు. పాలీసెట్ కు ఏప్రిల్ 15వ తేదీలోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏప్రిల్ 30వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. ఈ

అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలీసెట్ కోర్సులు పూర్తి చేయడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు పొందడానికి ప్రభుత్వం వివిధ పరిశ్రమలతో కోర్సులను అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం మరిన్ని వివరాలకు 9666209696 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.




# పింఛన్లు పంపిణీతో ప్రజల కళ్ళల్లో ఆనందం

**ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**

**రూ.460కోట్లు ప్రణాళికతో**

**ప్రతి ఇంటింటికి కులాయి ద్వారా తాగునీరు**

**పాఠశాలలు తెరిచిన వెంటనే తల్లికి వందనం పథకం అమలు**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:

ప్రతి నెల ఒకటో తేదీన తమ ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయడంతో ప్రజల కళ్ళల్లో ఆనందం కనబడుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన మంగళవారం మండలం కిష్టుపురం గ్రామంలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిష్టుపురంలో పలువుకు వృద్దులకు, వికలాంగులకు మంత్రి స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విడత విడతలుగా రూ.2250 మాత్రమే మూలుగుతూ పింఛన్లు ఇచ్చారని, రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది తెలుగు దేశం ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3000 పింఛను రూ 4000 చేశారని, డయాలసిస్ రోగులకు తలసేమియా రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా సుమారు రూ. 460 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు జూన్ నెలలో పాఠశాలలు తెరిచిన వెంటనే తల్లికి వందనం పథకం అమలు జరప పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి, పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఎంజీఆర్...



మెలియాపుట్టి. ఏప్రిల్.01. మేజర్ న్యూస్

ఎన్టీఆర్ భరోసాతో నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరా కలిగిందని, పేద కుటుంబాలకు సకాలంలో పింఛన్ల పంపిణీ జరగడం ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమం గ్రామ గ్రామాల్లో పండగ వాతావరణం కొనసాగుతుందని, అనుకున్న సమయానికి కచ్చితంగా పంపిణీ జరుగుతుందన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచగా తమ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కసారే వెయ్యి రూపాయలు పెంచి రూ.4 వేలు ఇస్తున్నారన్నారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, శాశ్వతంగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలుచొప్పున అందిస్తున్నారు అన్నారు. మెలియాపుట్టి లో ఐటీడీఏ ఏర్పాటు అవుతుందని అలాగే కూటమి ప్రభుత్వములో గిరిజన గ్రామాలకు రహదారులు, మౌలిక వసతులు కల్పనకు ప్రారధాన్ని తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్ టెక్‌కు ఐతమ్ విద్యార్థుల ఎంపిక



టెక్కలి మేజర్ న్యూస్:01

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యాసంవత్సరం పూర్తిచేసిన మెకానికల్ విభాగానికి చెందిన 07 మంది విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరచి పీపుల్టెక్ కంపెనీ ఉద్యోగాలకు ఎంపిక య్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి వార్షిక వేతనంగా రూ.3 లక్షలను ఆ కంపెనీ చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, మెకానికల్ హెచ్చడి డాక్టర్ పి.శ్రీహరి, టిపిఒ డాక్టర్ ఎం.ఎన్.వి.ఎస్.ఎస్. కుమార్ తదితరులు విద్యార్థులకు అభినందించారు.

# బలహీన వర్గాల సాధికారతకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారు



**బాడంగి, ఏప్రిల్ 1,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన పింఛన్ లబ్ధిదారులందరికీ ప్రతి నెల 1వ తేదీ ఉదయాన్నే రాష్ట్రమంతా అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లో బాగంగా కొత్తగా గ్రామానికి మంజూరైన పింఛన్లను మంగళవారం ఆకులకట్ట గ్రామంలో బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు చేతులు మీదుగా పింఛన్ లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా బాడంగి మండలం కు 22 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరయ్యాయని ఆయన అన్నారు సమాజంలోని బలహీన వర్గాల సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారుసమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు, వికలాంగులు, మరియు ఇతరులు గౌరవంతో కూడిన జీవనాన్ని కలిగి ఉండేలా చేయడమే ఈ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం ఈ లక్ష్యాన్ని సాధించడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచిందని అంతేకాకుండాయువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్నిషాలు కష్టపడుతున్నారని ఆయన అన్నారుఈకార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, గ్రామ సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రావి పల్లి సింహాచలం మరియు మండల అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో అధ్యాపకుల గురుకుల క్వార్టర్స్



**పూసపాటిరేగ, ఏప్రిల్ 1,మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పెర్ల గురుకుల విద్యాలయానికి చెందిన అధ్యాపకుల నివాస క్వాటర్స్ శిథిలావస్థకు చేరాయి. ఏ లక్ష్యంతో అధ్యాపకులు నివాసాలకు ఈ క్వార్టర్స్ నిర్మించారో ఈ క్వార్టర్స్ అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరడంతో క్వార్టర్స్ ను ఆనుకొని ఉన్న వసతి గృహానికి చెందిన గురుకుల విద్యార్థులు భయకంపితులవుతున్నారు. శిథిలావస్థకు చేరిన క్వార్టర్స్ చుట్టూ పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో విష సర్పాలకు ఆనవాళ్లుగా మారి విద్యార్థులు బితుకు బితుకుమంటూ విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.. శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ వలన అధ్యాపకులు కూడా పలు ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల క్వార్టర్స్ అందుబాటులో లేకపోవడంతో విశాఖపట్నం, శ్రీకాకుళం వంటి సుదూర ప్రాంతాల నుంచి గురుకుల విద్యాలయానికి అధ్యాపకులు రావడం ఇబ్బందికరంగా మారుతోంది. ఫలితంగా గురుకుల విద్యార్థులకు స్టడీ అవర్స్ వంటి అదనపు తరగతులను నిర్వహించడం కూడా కష్టతర సాధ్యంగా మారుతుంది. శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ ను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో నూతన క్వార్టర్స్ నిర్మాణాలను చేపడితే గురుకుల విద్యానియానికి వచ్చే అధ్యాపకులకు రవాణా సంస్థ తొలగిపోవడంతో పాటు అధ్యాపకులు గురుకుల విద్యార్థులకు అందుబాటులో ఉంటూ మెరుగైన ఫలితాలు సాధనకు సాధ్యమవుతుందన్న ఆశాభావాన్ని గురుకుల విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్స్ కు 337 మంది దరఖాస్తులు.!

## నేడు మండల కార్యాలయం లో వెరిఫికేషన్.!

**మెరకముడిదాం ఏప్రియల్ 1 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలం లో 18 సచివాలయాల పరిధిలో 29 గ్రామపంచాయతీల నుండి బీసీ కార్పొరేషన్ రుణాలు పొందుటకు 337 మంది దం ఖాస్తుల చేసుకున్నట్లు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయక్ ఒక ప్రక టనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్లు, మండల పరిషత్ అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు దరఖాస్తుదారుని వద్ద ఉన్న అన్ని సర్టిఫికెట్లను పట్టుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. ఈ ఇంటర్వ్యూలో గర్భాం, మెరక ముడిదాం , ఉత్తరావల్లి, వెదుళ్ళ వలస, గ్రామీణ బ్యాంకులు మేనే జర్లు, అలాగే పెరుమాలి ఐఓబి బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ చీపురుపల్లి వారు పాల్గొంటారని ఈ సందర్భంగా ఏవో సుధాకర్ పట్నాయక్ తెలియజేశారు.




# పింఛను పంపిణీ, పశువుల త్రాగునీటి తొట్లు' నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన





**బొబ్బిలి ఏప్రియల్ 1 మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (ఆంధ్రప్రదేశ్)లి భాగంగా మంగళవారం బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో "పశువుల త్రాగునీటి తొట్లు" నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) శంకుస్థాపన చేసారు.అలాగే కొత్తపెంట గ్రామంలో కొందరు లబ్ధిదారులకు పింఛను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకాలంలో ఫించన్లు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు బేతనపల్లి శ్రీరామ్మూర్తి, గున్నతోటవలస సర్పంచ్ శ్రీ ఎస్.ఈశ్వరరావు, ఎంపీడీవో పి. రవికుమార్, పశు సంవర్ధక శాఖ ఏడీ విష్ణు, టీడీపీ నాయకులు బేతనపల్లి రమణమూర్తి, కృష్ణ మూర్తి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం, బొబ్బిలి పట్టణం 4వ వార్డులో పింఛను పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి, బొబ్బిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీ మరిసర్ల రామారావు, 4వ వార్డు ఇంచార్జ్ శ్రీ పసుమర్తి గౌరి, 6వ వార్డు కౌన్సిలర్ మరియు టీడీపీ పట్టణ ఫ్లోర్ లీడర్ శ్రీ గెంబలి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచ ప్రాధాన్యాలు మేరకు ఉపాధి పనులు నిర్వహణ : కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద ఈ సీజనులో చేపట్టే పనులకు పంచ ప్రాధాన్యతలను నిర్దేశించడం జరిగిందని, ఈ మేరకు అన్ని మండలాల్లో పనులు నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. వచ్చే మూడు నెలల కాలంలో పంచ ప్రాధాన్యాలు ప్రకారం గ్రామాల్లో పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. పశువులకు నీటితొట్టెలను నిర్మించడం, సేద్యపు నీటికుంటలు నిర్మాణం, పంట కాలువల పునరుద్ధరణ, చెరువులు కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచుట, ఉపాధి వేతనదారులకు దినసరి వేతనం రూ.300 వచ్చేలా చేయడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. పంచప్రాధాన్యాల్లో భాగంగా పశు వులకు నీటితొట్టెల నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ మంగళవారం జామి మండలంలో శ్రీకారం చుట్టారు. మండలంలోని తాండ్రంకిలో పశువైద్య శాల ఆవరణలో రూ.33 వేల వ్యయంతో నిర్మించనున్న పశువుల నీటితొట్టె నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఆర్ధిక సంవత్సరంలో 306 నీటితొట్టెల నిర్మాణం చేపట్టాలని గుర్తించామని ప్రస్తుతం 46 నీటితొట్టెలను రూ.15.74 లక్షలతో మంజూరు చేయడం జరిగిందన్నారు. పశుపక్ష్యాదులకు ఉపయోగపడే విధంగా నీటితొట్టెల నిర్మాణాన్ని చేపట్టామని, వీటిని పదిరోజుల్లోగా అందబాటులోకి తీసుకువస్తున్నట్టు చెప్పారు. పశుసంవర్ధక శాఖ సమన్వయంతో నీటి వసతి వున్న ప్రదేశాల్లోనే వీటిని నిర్మించడం జరుగుతోందని, ఒక్కొక్కటి 6,600 లీటర్ల నీటినిల్వ సామర్ధ్యంతో నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో జలసంరక్షణ చేపట్టడం, పంటలకు సేద్యపు నీటి అవసరాలు తీర్చే చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున సేద్యపు నీటికుంటల ర్మాణాన్ని చేపడుతున్నట్టు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది (2025-26) ఆర్ధిక సంవత్సరంలో 10,357 సేద్యపు నీటికుంటల పనులు చేపడుతున్నట్టు చెప్పారు. జిల్లాలో పంటకాలువలను పునరుద్ధరించడం, ఆధునీకరించే పనులను ఉపాధిహామీ నిధులతో చేపట్టేందుకు నిర్ణయించామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో పంటకాలువ, ఫీడర్, సప్లై ఛానల్ పనులను అవసరాన్ని బట్టి మూడేళ్ల వ్యవధిలో చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. వచ్చే వర్షాకాలంలోపు పనులను పూర్తి చేయించే లక్ష్యంతో పంటకాలవ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1,346 కిలోమీటర్ల పొడవైన కాల్వలకు మరమ్మత్తులు చేయించాల్సి వుందని గుర్తించామన్నారు.

జిల్లాలో చెరువులు కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరిచేలక్ష్యంతో చెరువులను కుంటలను వాటి పూర్తి సామర్ధ్యంతో వుండేలా పునరుద్ధరించాలని భావిస్తున్నట్టు చెప్పారు. చిన్ననీటి చెరువుల పనులు చేపట్టినపుడు చెరువు గట్టు బలపరచడంతోపాటు కట్టపై భాగం కనీసం మూడు మీటర్లు వెడల్పు వుండేలా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. జిల్లాలో ఈ ఏడాది 4,716 చెరువుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ చెప్పారు.

ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో ఉపాధి వేతనదారులకు కనీస వేతనం రూ.300 వుండేలా చర్యలు చేపట్టడమే లక్ష్యంగా 1.33 కోట్ల పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రతి శుక్రవారం రోజ్‌గార్ దివస్ సందర్భంగా వేతనదారులకు ఆయా పనులకు సంబంధించిన మార్కవుట్‌పై దినసరి వేతనంపై ఖచ్చితమైన అవగాహన కల్పించే చర్యలు చేపట్టడం ద్వారా కనీస వేతనం సాధించేలా చర్యలు చేపడతామని తెలిపారు. పని ప్రదేశంలో ఉదయం 5.30 నుంచి 10.30 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 వరకు పనిచేయించేలా చర్యలు చేపడుతున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు.

## పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ



**పార్వతీపురం రూరల్ ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్) :** వేసవికాలంలో మూగజీవాలు త్రాగునీరు కోసం ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నీటి తొట్టెల నిర్మాణం కార్యక్రమం ఎంతో హర్షించదగ్గర అని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి మంగళవారం అయినా మండలం వెంకంపేట గ్రామంలో భూమి పూజ చేశారు. ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న నీటి తొట్టెల ద్వారా మూగజీవాలకు,పశువులకు తాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పశువులకు వేసవిలో నీటిఎద్దడి లేకుండా ఉండేందుకు వీటి నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. వీటిని నియోజకవర్గం పరిధిలోని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పశువుల తాగునీటి తొట్టెలు, గోశాలలు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం వేసవిలో పశువులకు నీటి ఎద్దడి లేకుండా వాటికి అవసరమైన తాగునీటి తొట్టెలను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన టెన్త్ పరీక్షలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభ మైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయు డు వెల్లడించారు. అదేవిధంగా రావి వలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగాయని తెలి పారు. ఈమేరకు మంగళవారంతో పదవ తరగతి పరీక్షలు ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయుడు పేర్కొన్నారు

## తాగునీటి తొట్టి పనులు ప్రారంభం



**మక్కువ , ఏప్రిల్ 1,(మేజర్ న్యూస్) :** మండలంలో మార్కొండుపుట్టి పంచాయతీ పరిధిలో గల పెద్దగైశిల గ్రామంలో పశువుల తాగునీటి తొట్టె పనులను మంగళవారంనాడు ప్రారంభించారు . వేసవిని దృష్టిలో పెట్టుకొని పశువులు మంచినీరు తాగిందుకు వీలుగా నీటి తొట్టి పనులు ప్రారంభించడం ఎంతో హర్ష దాయకమని ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పెంపడాపు సుగుణేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి మజ్జి గణపతి , టిడిపి నాయకులు వెంపటాపు సోము నాయుడు, తాడ్డి ఈశ్వరరావు, వెంపటాపు నారాయణరావు, వెంపటాపు రవి, శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి ,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపద్యంలో వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా ప్రజలు తగు జాగ్రత్తలు తీసు కోవాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడించారు. ఈమేరకు మంగళ వారం సూర్య ప్రతినిధితో డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా ఆరు బయట పని చేసేవారు ఏదైనా పనినిమిత్తం బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ నీళ్లు తాగడంతో పాటు డిహైడ్రేషన్ తలెత్తకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బయటకు వెళ్లేవారు తెలుపు లేతరంగుల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. అదేవిధంగా తలపై టోపీ పెట్టుకోవాలని లేదా రుమాలు చుట్టుకోవాల్సి ఉందన్నారు. నీళ్లు, నిమ్మరసం ,కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, వంటివి తాగాలని తెలిపారు. ఎండలో పనిచేసేవారు ఇబ్బందిగా అనిపిస్తే తక్షణమే చల్లని ప్రదేశంలో సేద తీరాలన్నారు. అధిక వేడివల్ల ఆహారం త్వరగా పాడవుతుందని అటువంటివి తింటే డయేరియాకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు,గర్భిణీలు, వృద్ధులు, మధ్యాహ్నం పూట బయటకు వెళ్లొద్దని డాక్టర్ జగన్మోహనరావు సూచించారు.

## 'పెద భోగిలలో నవోదయం 2.0'




**సీతానగరం ఏప్రిల్ 1 మేజర్ న్యూస్:** డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సీతానగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ డి .పద్మావతి పరి రక్షణలో పెదభోగిల గ్రామం లో యువతీ యువకులకు అలాగే గ్రామస్తులకు నాటుసారాయి తాగడం వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాలలో నాటుసారాయి అమ్మకాలు నిర్మూలన ధ్యేయంగా రెవెన్యూ మరియు పోలీసుల సహకారంతో నిరంతర నిఘా . అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది , మరియు గ్రామ పెద్దలు, యూత్ మెంబెర్స్ పాల్గొన్నారు.



# పార్వతీపురం / మన్యం జిల్లా



## అడ్డగోలుగా అనుమతులు

- కొమ్ముకాస్తున్న ప్లానింగ్ అధికారులు
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న పట్టణ ప్రణాళిక విభాగం
- జీఓలను అమలు చేయలేని అధికారులెందుకు అంటున్న ప్రజాసంఘాలు
- తక్షణమే కలెక్టర్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం, ఏప్రియల్ 1, మేజర్ న్యూస్ :** పార్వతీపురం లో నిబంధనలు కు విరుద్ధం ంగా అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. బై పాస్ రోడ్డు లో బహుళ అంతన్నల భవనం నిర్మిస్తున్న అధికారులకు కనపడకపోవడం విశేషం లక్షలాది రూపాయలు రావాల్సిన' ఆదాయాన్ని లక్షలు లో మింగేస్తూ ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుక నిర్మాణం ఆదిలోనే ఆపకుండా పూర్తి అయ్యేవరకు నిర్మాణానికి శ్రీరామ రక్షణగా అధికారులు వ్యవహరించడం చర్చనీయంగా మారింది. వేల రూపాయల జీతాలు తీసుకుంటూ అదీ చాలక ఆవినీతి ఆక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న ప్లానింగ్ విభాగంపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవ లేదో అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. టౌన్ ప్లానింగ్లో పెచ్చుమీరుతున్న అవినీతి. దీపం ఉన్నప్పుడే చక్కదిద్దు కోవాలన్న సామెతను నిజం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు. ఉద్యోగం ఉన్నప్పుడే నాలుగు రాళ్ళు వెనకేసుకోవాలన్న చందంగా అక్రమ నిర్మాణం కన బడిన చోటళ్ళా టౌన్ ప్లానింగ్ అధికారులే డీల్ మాట్లాడుతుండడం పార్వతీపురం జిల్లా లో ప్రస్తుతం హాట్ టాపికా మారింది. అయితే తాజాగా పట్టణ ప్లానర్ పై అవినీతిఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులు గా పార్వతీపురం లోనే పట్టణ ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహిస్తుండడంతో పట్టణం లో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగినా ముడేపులు చెల్లించాల్సిందేనని కింది స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారు లకు హుకుం జారీ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గత పట్టణ ప్లానింగ్ అధికారి పై అవినీతి కథనాలు చాలా వచ్చినప్పటికి అధికారులు కనీస చర్యలు తీసుకోలేదు. అవినీతి కి కేర్ అఫ్ అడ్రెస్స్ అయన పై ఆరోపణలు రావడం తో బదిలీ పై తప్పించుకుని వెళ్లిపోయారు. అయితే ఇప్పుడు కూడా అదే పండా లో నడుస్తుంది ముడుపులు చెల్లిస్తే ఎటువంటి అక్రమానికైనా ప్లాన్ ఇచ్చేయవలసిందే అయితే తాజాగా అక్రమాలు, అవినీతి ప్రచారం తారా స్థాయికి చేరినట్లు ప్రచారం జరుగుతుంది భవనంపై అక్రమం నిర్మాణం జరుగుతుంది. బెలగం, పార్వతీపురం పట్టణ, వరాహల గెడ్డ దిగువన , బై పాస్ రోడ్డు, నారాయణ కళాశాల, సౌందర్య థియేటర్ వెనుకనతదితర ప్రాంతాలలో నిర్మాణాలు పై అధికారులు విచారణ జరిపితే అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తాయి. సమీపంలో బై పాస్ రోడ్డు లో జి ౦5 కు ఎలా అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం అయితే భారీగా ముడుపులు అందాయనే అందుకే ఆ భవనంపై ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా పట్టణం లో ఏదైనా ఫ్లోర్ నిర్మించాలంటే సదరు భవన యజమాని ప్లాన్ పెట్టుకుంటే సెట్ బ్యాక్స్ లేవు అవి లేవు ఇవి లేవు అంటూ భవన యజమానులకు చుక్కలు చూపిస్తారు. బిల్డింగ్ ఇన్ స్పెక్టర్లు కాని ముడుపులు చెల్లిస్తే మాత్రం వచ్చిన వాటాల్లో పెద్ద సార్ కి ఇచ్చి మరీ పిర్యాదులు వచ్చినా బిల్డింగ్ జోలికి వెళ్ళడం లేదనేది పార్వతీపురం లో ప్రతిఒక్క బిల్డర్ చెప్పుకొనే మాట. ఏదిఏమైనప్పటికీ పార్వతీపురం లోని అక్రమ నిర్మాణాల వ్యవహారం మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయనేది స్థానిక నివాసితుల వాదన. చూడాలి ఈ బిల్డింగ్ వ్యవహారంపై నగర పాలకసంస్థ కమిషనర్ ఏ విధంగా స్పందిస్తారనేది.



## వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తించాలి



**పార్వతీపురం రూరల్ ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్):** వ్యాధులను సకాలంలో గుర్తించడం మూలంగా వాటిని ప్రారంభ దశలోనే నిర్మూలించవచ్చని ఇందుకోసం వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి టి జగన్మోహన్రావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న అన్ని వైద్య సదుపాయాలను ప్రజలకు పూర్తి స్థాయిలో సద్వినియోగం ్టసుకోవాలని కోరారు. మంగళవారం మండలంలో పుట్టూరు, చినబొండపల్లి గ్రామాల్లో ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలపై పర్యవేక్షణ చేశారు. ఆరోగ్య సర్వే ల ద్వారా వ్యాధి లక్షణాలను గుర్తించే తీరు పరిశీలించి,ఎన్సిడి సర్వే ఏ మేరకు పూర్తి చేసారో మొబైల్ యాప్ లో పరిశీలించారు.గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో అక్కడ ప్రజలు పొందుతున్న వైద్య సేవలు,వారికి నిర్వహిస్తున్న పరీక్షలు,చికిత్సా వివరాలపై ఆరా తీసి రికార్డులో పరిశీలించారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం క్రమేణా ఏ మేరకు మెరుగు పడుతుందో పర్యవేక్షించాలన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్య సేవలపై అక్కడ గర్భిణీ లను అడిగి తెలుసుకున్నారు.వేసవి జాగ్రత్తలపై వారికి సూచనలు చేశారు.హెల్త్ వెల్నెస్ కేంద్రంలో మరియు 104 వాహనంలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యతను తనిఖీ చేశారు.అక్కడ త్రాగు నీరు,నీటి నాణ్యతా పరీక్షల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు.అనారోగ్య లక్షణాలను సకాలంలో గుర్తించి,వ్యాదులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ ఐశ్వర్య, కార్యాలయ డెమో యోగీశ్వరరెడ్డి,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైద్య సిబ్బంది సౌజన్య, కమల,పద్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ పోలమాంబ అమ్మవారి మహా చండీ యాగం



**మక్కువ, రూరల్ ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్):** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి 10వ మంగళవారం సందర్భంగా చదురు గుడి ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాటుచేసిన మహా చండీయాగం కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ పోలమాంబ అమ్మవారి మహా చండీయాగం కార్యక్రమంలో భాగంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి మహా చండీ యాగాన్ని కనులారా తిలకించి దివ్యానుభూతి చెందారు. ఇందులో భాగంగా రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శ్రీ పోలమాంబ అమ్మవారి మహా చండీయాగం లో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజల సమర్పించారు. అనంతరం చదురు గుడి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చి శ్రీ పోలమాంబ అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహా చండీయాగం , మహా అన్నదాన కార్యక్రమం సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. మహా చండీ యాగం గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఎంతో కన్నుల పండుగ జరగడం విశేషం. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్వయంగా మహా చండీయాగములో పాల్గొనడం మరో ప్రత్యేకత సంతరించుకుంది.

## జీవన ఉపాధి మెరుగుపడాలి





**పార్వతీపురం రూరల్ ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్):** మహిళా సంఘాల సభ్యులు వారి వారి జీవన ప్రమాణాలను,జీవన ఉపాధి ,మెరుగుపరుచుకునేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని వెలుగు ఏపీఎం బలగ సన్నిబాబు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఇందుకు సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక పై శిక్షణ మంగళవారం జరిగింది.2025-26 జీవన ఉపాధి కొరకు ఏ విధంగా యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కుటుంబం కూడా వన్ ఫ్యామిలీ వన్ ప్రోడక్ట్‌గా ఉండాలని, ప్రతి మహిళ ఆ కుటుంబానికి ఆర్థిక వనరు కావాలని ఆకాంక్షించారు. మహిళలకు వ్యాపారవేత్తలుగా మార్చి వారి లో ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సెక్షన్లో సీసీలతో పాటు వివో ఏలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి




**బొబ్బిలి రూరల్ ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.గోపాలం, సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో వేతనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఉపాధి బకాయి బిల్లులు చెల్లించాలని, ఏడాదికి 100రోజులు పని కల్పించి కనీస వేతనం రోజుకు రూ.300 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రూ.11.79 కోట్లతో గిరిజన రోడ్ల అభివృద్ధి: మంత్రి సంధ్యారాణి



**మక్కువ , ఏప్రిల్ 1,(మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండల గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి 11 కోట్ల 50 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం నాడు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన దుగ్గేరు నుండి మెండంగి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి గిరిజన ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ... డోలీలు మోత నుండి గిరిజనులను విముక్తి చేసేందుకు మక్కువ మండలంలో 11 కోట్ల యాభై లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు ఆమె స్పష్టం చేశారు. ఆడారుగెడ్డ పై దుగ్గేరు వద్ద వంతెన నిర్మాణం చేపట్టేందుకు మూడు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ఆమె తెలిపారు. అలాగే దుగ్గేరు - గుంటభద్ర రోడ్డు నిర్మాణానికి ఆరు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పనసభద్ర - జగ్గుందొర రోడ్డు నిర్మాణానికి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. మూకవలస - రేగుమానువలస మధ్య రోడ్డు నిర్మాణానికి యాభై లక్ష రూపాయలు మంజూరు చేసినట్టు మంత్రి వెల్లడించారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబడుతున్నట్టు ఆమె వివరించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారి నిర్మాణం ద్వారా గిరిజనులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడానికి కోటబి ప్రభుత్వం కృషిచేస్తున్నట్టు ఆమె తెలిపారు. మండలంలో సురాపాడు ప్రాజెక్టు అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె అన్నారు. 22 గ్రామపంచాయతీల్లో రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నేను పదవిలో ఉండే ఈ ఐదేళ్లలోనే రోడ్ల నిర్మాణాలతో పాటు కనీస మౌలిక సదుపాయాలు కల్పన చేపడతామని వివరించారు.

గ్రామాల అభివృద్ధికి ఆయా గ్రామ సర్పంచులు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. దుగ్గేరు - మెండంగి మధ్య రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణం వలన గిరిజన గ్రామాలకు మంచి మౌలిక సదుపాయం కలిగిందని అన్నారు. మంగళవారం జరిగిన రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తమదైన మార్కును చూపించారు. మంత్రి కార్యక్రమం సందర్భంగా గిరిజన గ్రామ ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గిరిజనుల నుండి సమస్యల వినతలను స్వీకరించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి అక్కడే ఉన్న తహసిల్దార్ షేక్ ఇబ్రహీం కు పరిష్కారానికి ఆదేశించడం విశేషం. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పనసభద్ర సర్పంచ్ సీదరపు గంగమ్మ, తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల అభివృద్ధి అధికారి డి డి స్వరూపారాణి, మండల 21 గ్రామ పంచాయతీలు నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరు. అలాగే పనసభద్ర పంచాయతీ పరిధిలోని అనేక గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పార్వతీపురం మున్సిపాలిటీలో

# 87% ఆస్తి పన్ను వసూళ్లు



**పార్వతీపురం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీలో 2024 25 ఆర్థిక సంవత్సరం గాను ఆస్తి పన్ను 87% ఐదు కోట్ల 29 లక్షల 67000 రూపాయలు వసూల్ అయినట్టు పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ,25 ఆర్థిక సంవత్సరం గాను పార్వతిపురం మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయి 9 కోట్ల తొమ్మిది లక్షల నాలుగువేల 70 రూపాయలు బకాయి వసూళ్లు కావలసి ఉండగా 2025 మార్చి 31వ తేదీ నాటికి 87% ఐదు కోట్ల రెండు లక్షల 9 వేల 67 రూపాయలు వసూల్ అయిందని మిగతా వసూలు కావాల్సిందే నాలుగు కోట్ల ఆరు లక్షల 5000 రూపాయలు వసూలు చేయవలసి ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మిగిలిన మొత్తాన్ని ఏప్రిల్ 30వ తేదీ వరకు వసూలు చేస్తావని తెలియ చేశారు. మిగిలిన వసూలు రావలసిన మొత్తాల్లో ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు తదితర వాటిపై వసూల్ చేయవలసిందన్నారు. ఈ వసూళ్లలో ఆస్తి పన్ను 87%, నాన్ టాక్స్ ,నీటి పన్ను, ఆశీలు వసూళ్లు, షాపింగ్ కాంప్లెక్స్ వసూలు 54 శాతం, ఆశీలు వసూలు 100% పూర్తి చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు నీటి తొట్ల నిర్మాణం

**శంకుస్థాపన నిర్వహించిన సర్పంచ్, ప్రధాన కార్యదర్శి......**

కొయ్యూరు ఏప్రిల్ 1మేజర్ న్యూస్ :

సర్పంచ్ మాకాడ బాలరాజు, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, బిజెపి నాయకుడు మేడిబోయిన చక్రరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ కొయ్యూరు మండలంలో 22 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 33 వేల రూపాయలు నిధులను ప్రభుత్వం మంజూరు చేయనుందని దొరబాబు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు,జీలకర్ర శ్రీను, నేమాని



సత్యనారాయణ,వంజరి సన్యాసిరావు,పంచాయతీ కార్యదర్శి నాయుడు వీఆర్పీ దుమంతి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 12న హనుమాన్ బైక్ ర్యాలీ

**- శోభాయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు**



గాజువాక ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీ ఈనెల 12న జరగనున్నదని హనుమాన్ శోభయాత్ర నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నాడుగాజువాక టిడిపి కార్యాలయంలో జరిగిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే ,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం బిజేపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు , హనుమాన్ శోభాయాత్ర కన్వీనర్ శివాజీ , నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హిందువుల ఐక్యతను చాటిచెప్పే శోభ యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. శోభయాత్ర ర్యాలీ నిర్వాహకులు మాట్లాడుతూ 12వ తేదీన గాజువాక కణితి రోడ్డు వంటిల్లు కూడలి నుంచి 1000 బైకులు 100 కార్లలో హనుమాన్ శోభాయాత్ర బైకు ర్యాలీ ప్రారంభం అవుతుందని ఎన్ఏడి , మద్దిలపాలెం పోలమాంబ గుడి మీదుగా బీచ్ రోడ్డు పార్క్ హెూటల్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. అక్కడ నుంచి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 10 వేల మంది హైందవులు అందరూ కలసి తప్పెటగుల్లు,కోలాటాలు,మేలతాలాలతో నడుచుకుంటూ కాళీమాత గుడి వరకు చేరుకుని మహా హారతితో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు.పార్టీలకు కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు శంకరరావు,నాగేశ్వరరావు ,ముసలయ్య ,రంగనాయకులు ,టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

భీమునిపట్నం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : నేటి తో పదవ తరగతి పరీక్షలు ముగిసినట్లు ఏం. ఈ. ఓ. 1 ఏం. శివ రాణి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ మార్చి 17 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 1 తో ముగిసినట్లు తెలిపారు. భీమిలి మండలం లోని 14 పరీక్షా కేంద్రాలైనా పెద్ద మంగమారి పేట, 18వ వార్డు ఏం. పి.ఎల్. హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్, జెడ్ పి హెచ్ సి బాలురు, బాలికల స్కూల్, డా. బి. ఆర్. అంబేద్కర్ హై స్కూల్, తిరుమల హై స్కూల్, సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎ. పి. రెసిడెన్సియల్, పి. ఎన్. ఏం. హై స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్. ఆర్. తాళ్లవలస, శారద స్కూల్, శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రకృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఏక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని చేప్పారు. ఈ పరీక్షల్లో 21ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలనుంచి అదే విధంగా 20 ప్రవేట్ పాఠశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చేప్పారు. 3-4-2025 నుండి పరీక్షపత్రాల మూల్యంకనం విశాఖపట్నం లో జూబిలీ పాఠశాల ప్రాంగణం లో జరుగుతుందని ఏం. ఈ. ఓ. శివరాణి తెలిపారు.

# పశువులకు నీటి తొట్ల నిర్మాణం



సర్పంచ్ మాకాడ బాలరాజు, ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, బిజెపి నాయకుడు మేడిబోయిన చక్రరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ కొయ్యూరు మండలంలో 22 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 33 వేల రూపాయలు నిధులను ప్రభుత్వం మంజూరు చేయనుందని దొరబాబు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు,జీలకర్ర శ్రీను, నేమాని సత్యనారాయణ,వంజరి సన్యాసిరావు,పంచాయతీ కార్యదర్శి నాయుడు వీఆర్పీ దుమంతి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

**శంకుస్థాపన నిర్వహించిన సర్పంచ్, ప్రధాన కార్యదర్శి......**

కొయ్యూరు ఏప్రిల్ 1మేజర్ న్యూస్ :



## విడిది గృహాల ఏర్పాటుతో ఉపాధి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**డుంబ్రిగుడ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:-**

పర్యాటకులకు ఆహ్లాదం కలిగేలా విడిది గృహాలను ఏర్పాటు చేసుకుంటే ఉపాధికి ఊతమిచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పీటీజీ గిరిజనులకు సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్యం పర్యటన నేపథ్యంలో పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడు, కోసంగి గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సమావేశానికి స్థల పరిశీలనతోపాటు జాతీయ రహదారికి అనుకుని వాలీబాల్ మైదాన ప్రాంగణంలో వాహనాల నిలుపుదల స్థలాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్బర్దర్తో కూడిన ఉన్నత యంత్రాంగం సందర్శించారు. పెదపాడులో జన్మన్ గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో ఆయన మాట్లాడ్లారు. గృహాలను త్వరితగతిన నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారికి అనుకుని ఉన్న ఈ గ్రామంలో జన్మన్ గృహాలు నిర్మితమయితే పాత ఇళ్లకు సొబగులు కల్పించి స్థానికంగా ఉపాధి కల్పించుకుంటే ఆదాయాన్ని పెంపొందించకుంటారని గిరిజనులకు సూచించారు. కోసంగి గ్రామంలో తాగునీటి సౌకర్యం లేక గెడ్డ నీటితో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు విన్నవించారు. స్పందించిన ఆయన తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, వీఆర్వో సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంభిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా ప్రత్యేక అధికారి గిరీష్.



అనకాపల్లి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ వైస్ చైర్మన్, జిల్లా ప్రత్యేక అధికారి పిఎస్ గిరీష్ మంగళవారం అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం చైర్మన్ పీలా నాగ శ్రీను, ఈవో రాంబాబు వారికి ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనానంతరం అర్చకులచే ఆశీర్వచనం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిసెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన పెసా ఎన్నికలను నిర్వహించండి

డుంబ్రిగుడ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:-

పాడేరు డివిజన్ పరిధిలో వాయిదా పడిన పెసా కమిటీల ఎన్నికలను నిర్వహించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు బోసు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో గత నెలలో గిరిజన ప్రాంతంలో ఎన్నికలను నిర్వహించారని చెప్పారు. అనివార్య కారణాలతో కొన్ని చోట్ల నిలిచిపోయాయని అన్నారు. నిలిచిన ఎన్నికలను పునరుద్ధరించి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తిరుపతినాయుడు, దామోదరరావు సేవలు శ్లాఘనీయం: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం, మార్చి 31 (మేజర్ న్యూస్):** జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ చేస్తున్న డా. ఎన్.తిరుపతినాయుడు సేవలు శ్లాఘనీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. అదేవిధంగా విద్యా శాఖ సహాయ సంచాలకులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న పాలవలస దామోదరరావు సేవలు మిగిలిన ఉద్యోగులు అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ ప్రసంశించారు. విద్యా శాఖలో డీఈఓ, ఏడీగా విధులు నిర్వహిస్తూ సోమవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా స్థానిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖాధికారిగా తిరుపతి నాయుడు జిల్లాలో తనదైన శైలిలో మంచి పనితీరును కనబరచారాని అభినందించారు. తన విధులను అత్యంత సమర్ధవంతంగా, బాధ్యతతో నిర్వర్తించేవారని చెప్పారు. అంకితభావం, నిబద్దతకు తిరుపతి నాయుడు ప్రతిరూపమని పేర్కొన్నారు. నేటి తరం ఉద్యోగులు ఆయన పనితీరును చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. జిల్లాలో ఉన్న కొద్దిపాటి సమర్ధవంతమైన అధికారుల్లో తిరుపతి నాయుడు ఒకరని కొనియాడారు. రాబోయే డీఈఓ ఆయన లోటును తీర్చాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి నాయుడు ఉద్యోగ విరమణ చేసినప్పటికీ, అవసరమైతే భవిష్యత్తులో ఆయన సేవలను వినియోగించుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కేవలం ఐదు నెలలు మాత్రమే డీఈవోగా నిధులు నిర్వహించి అందరి మనలో పొందిన ప్రతిభావంతులు తిరుపతి నాయుడు అని అన్నారు.

సహాయ సంచాలకులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన పాలవలస దామోదరరావు శాఖకు అందించిన సేవలు అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. విద్యా శాఖ అధికారులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మాదిరిగా ఇచ్చిన లక్ష్యాలను సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. అనంతరం డీఈఓ, ఏడీలకు కలెక్టర్ జ్ఞాపికను అందిస్తూ దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీతలు తిరుపతి నాయుడు, దామోదరరావు మాట్లాడుతూ, చేసే ప్రతి ఉద్యోగికి వృత్తి పట్ల అంకితభావం, చిత్తశుద్ధి ఉండాలని అన్నారు. అందులో భాగంగానే తన పనిలో సంతోషాన్ని వెతుక్కుంటూ విధులను నిర్వహించామని అన్నారు. ఏ వృత్తి లోనైనా సానుకూల దృక్పథం విజయానికి సోపానమని, మాట పడకూడదన్న తపనే తమ విజయానికి కారణమని పేర్కొన్నారు. తనకు చేదోడువాదోడుగా ఉన్న కుటుంబ సభ్యులకు, సహెూద్యోగులకు, మిత్రులకు ఈ సందర్భంగా వారిరువురూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, సహాయ సంచాలకుల కుటుంబ సభ్యులు,పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు మిత్రులు, జిల్లా అధికారులు, విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఏప్రిల్ 1, (మేజర్ న్యూస్):** జిల్లాలో మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తక్షణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గృహ నిర్మాణం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, ఇంజినీరింగ్ పనులు, తదితర అంశాలపై మంగళవారం మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న 7,134 మరుగుదొడ్లు పూర్తి చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడా ఉండరాదని ఆయన పేర్కొన్నారు. పియం జన్ మాన్ కార్యక్రమంలో గృహ నిర్మాణం శత శాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ సచివాలయం సిబ్బందిని ఒక్కో గ్రామానికి బాధ్యులను చేయాలని ఆయన అన్నారు. ప్రతీ వారం ప్రగతి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. 4 వేల గృహాలను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సాలూరు మున్సిపాలిటీ పరిధిలో 437 మందికి, పార్వతీపురం మున్సిపాలిటీలో 548 మందికి, పాలకొండలో 197 మందికి అదనపు సహాయం జమ చేయడం జరిగిందని చెప్పారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించాలి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాట్సాప్ పరిపాలన ద్వారా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 75 వేల మంది ఎస్ సి, ఎస్ టి లబ్ధిదారులు పి యం సూర్యఘర్ క్రింద జిల్లాలో ఉన్నారని, అందుకు అవసరమగు సౌర విద్యుత్ పార్కు నిర్మాణం చేయుటకు స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పని చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇడి ఆర్ డి ల వారీగా నివేదికలు సమర్పించాలని ఆయన చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మాట్లాడుతూ రైతు గుర్తింపు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డా.పి ధర్మచంద్రా రెడ్డి ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కోడా చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి చంద్ర శేఖర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ఉద్యాన అధికారి బి శ్యామల, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పై గ్రామసభ, అవగాహన ర్యాలీ




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 1,(మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు లో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట గ్రామంలో మండల తాసిల్దార్ ఎన్.శేఖర్ ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామసభ ర్యాలీని నిర్వహించినట్లు తాసిల్దార్ ఎన్. శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో భూముల సర్వే పై జరిగిన తప్పులను సవరించటం, నిజమైన భూమి హక్కుదారునికి భూమి చెందే విధంగా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూముల రీ సర్వేలో ఏమైనా తప్పిదములు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. భూములు కలిగిన నిజమైన హక్కుదారులకు రాజముద్రవేసి హక్కు పత్రములు అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చైతన్య స్రవంతి, వీఆర్వో సుమతి, మండల సర్వేయర్, మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురం మండలంలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 1, (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, చెముడుగూడ గ్రామంలో మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నీటి తొట్టెల నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...వేసవి దృష్ట్యా పశు పక్షాదులకు నీటి ఎద్దడి లేకుండా ఈ నీటికుండీల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఆర్థిక అభివృద్ధిలో భాగమైన పశుసంపదపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించడం హర్షించదగ్గ విషయమన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, జెకెపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ మేరకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పించను నగదు మొత్తాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు,ఏఎంసి చైర్ పర్సన్ కళావతి, మండల టిడిపి కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 1, (మేజర్ న్యూస్):** మండలములో వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో పదవతరగతి చదివిన విద్యార్థులకు మార్చి నెల 17 నుంచి నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 1 మంగళ వారం తో ప్రశాంతంగా ముగిసాయి ఎల్ కోట మండల కేంద్రం లోని జడ్పీ హై స్కూల్ ఏ పీ మోడల్ స్కూల్ రెండు కేంద్రాలలో మొత్తముగా 508 పరీక్షలకు హాజరు అయ్యారు వీరిలో గతం లో పధి ఫెయిల్ అయిన విద్యార్థులు 6 గురు కూడా పరీక్షలు రాసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మాస్ కాపీ స్లీప్స్ అందించడం వంటివి జరగకుండా పరీక్షలు సజావుగా సాగి ఈ రోజుతో ముగియడం తో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు విద్యార్థుల భవిష్యత్ కు తోలి మెట్టుగా భావించే ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# నీతి, నిజాయితే తిరుపతినాయుడు నైజం

## టీచర్ నుండి డీఈవో వరకు మచ్చలేని ఉద్యోగ ప్రస్థానం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 01, (మేజర్ న్యూస్):** నీతి నిజాయితే అయన నైజం. తన వృత్తిలో నిక్కచ్చిగా ఉంటూ పలువురికి ఎల్లప్పుడూ ఆదర్శంగా ఉండాలన్నదే ఆయన తపన. మనము మన వృత్తిని దైవంగా భావిస్తే దైవం కూడా మనల్ని ఎల్లప్పుడూ చక్కగా చూస్తుందన్నది ఆయన వాదన. తన కుటుంబ సభ్యులతోనూ, తన దగ్గర విధులు నిర్వహించిన ఉపాధ్యాయులతోనూ ఎల్లప్పుడూ ఇదే వాక్యాన్ని చెబుతుండేవారు. మనము పదిమందికి ఉచితంగా విద్యను అందిస్తే మనకు కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానం లభిస్తుందని అంటుండేవారు. ఆయనే పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారిగా నేడు పదవి విరమణ చెందిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. నల్ల తిరుపతి నాయుడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...... డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు పూర్తిగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఒక సెకండరీ గ్రేడ్ టీచర్గా వృత్తిని ఆరంభించారు. తిరుపతి నాయుడు 42 ఏళ్ల పాటు ఉద్యోగ ధర్మాన్ని బాధ్యతగా ఏ మచ్చ లేకుండా అంచులంచెలుగా ఎదిగే నాడు జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు పార్వతిపురం మన్యం జిల్లా గరుగుబిల్లి గ్రామంలో 1963 లో నల్ల రామినాయుడు, అమ్మడమ్మ లకు జన్మించారు. తన 19వ ఏటనే సెకండరీ గ్రేడ్ టీచర్ గా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. నేటికీ ఆయన 42 సంవత్సరాలు పాటు తన ఉద్యోగ ధర్మాన్ని నిక్కచ్చిగా నిజాయితీగా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా బాధ్యతగా కొలువురికి ఆదర్శంగా మీకు చాలా ఉద్యోగాన్ని నిర్వర్తించారు. అంచల అంచులు ఎదిగి నేడు జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యత అనే నిర్వర్తించి పదవి బాధ్యతలను చేపట్టి పదవి విరమణ చెందారు. సమాజంలో గుర్తింపు, ప్రత్యేక గౌరవం ఎవరికైనా ఉందంటే అది ఒక ఉపాధ్యాయునికే అని చెప్పాలి. వ్యక్తి పట్ల అంకితభావం మంచి వ్యక్తిత్వం నడవడిక ఉంటే ఉపాధ్యాయ మిత్రులు ఉన్నత స్థానానికి ఎదగవచ్చని నిరూపించారు జిల్లా విద్యాశాఖ అధికారి నల్లా తిరుపతి నాయుడు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన అక్షరాల తోటలో మంచి కుసుమ%శీ%లా ఎదిగి నేడు జిల్లా విద్యాశాఖ అధికారిగాను, ఉత్తమ ఉపాధ్యాయుడుగాను ఎన్నో సత్కారాలను సన్మానాలను అందుకొని కీర్తి శిఖరానికి చేరుకున్నారు. 1963 లో జన్మించిన తిరుపతి నాయుడు తన ఇరవై ఏళ్లకే 1983 జూలైలోనే ఉపాధ్యాయుడుగా బాధితులు చేపట్టి గుమ్మ లక్ష్మీపురం ఏజెన్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్గా బాధ్యతలు చేపట్టారు. ఇక అక్కడి నుంచి ఎన్నో మైలురాళ్లు దాటుకుంటూ ఒక మెట్టు పైకి ఎక్కుతూ ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. 1990లో పార్వతీపురం జూనియర్ కళాశాల బ్రాంచి స్కూల్ అసిస్టెంట్ గాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. 1997 నుండి 2000 వరకు గుమ్మలక్ష్మీపురం మండలం విద్యాశాఖ అధికారిగా ఆ తరువాత బొబ్బిలిలో డిప్యూటీ డీఈవోగా పూర్తి అదనప బాధితులు నిర్వహించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా బొమ్మరిల్లు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో ఎఫ్ఏసి



ప్రిన్సిపల్ గాను విశాఖ జిల్లా భీమిలిలో సుమారు 16 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో అధ్యాపకునిగాను, అనంతరం విజయనగరం వేణుగోపాలపురం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఎఫ్ చేసి ప్రిన్సిపల్ గాను ఈయన మచ్చలేని స్వచ్ఛమైన ఉద్యోగులుగా మంచి పేరు ప్రఖ్యాతలను ప్రత్యేక గుర్తింపును గౌరవాన్ని పొందారు అనడంలో సందేహం లేదు. ఈ మేరకు 2024 అక్టోబర్ 26న పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టారు తిరుపతి నాయుడు. తిరుపతి నాయుడు వద్ద విద్య నేర్చుకున్న శిష్యుడు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో వివిధ హెూదాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. వీరిలో చాలామంది డిఎస్పీలుగాను బ్యాంకు మేనేజర్లు గాను ఉపాధ్యాయులు గారు ఉద్యోగాలు చేయడం గర్వకారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ను అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో సెమినార్లు కాన్ఫరెన్స్లో పాల్గొని మేధావుల ప్రశంసలు కూడా అందుకున్నారు తిరుపతి నాయుడు. అలాగే ప్రాంతీయ, రాష్ట్రస్థాయి వర్క్ షాపులు శిక్షణ కేంద్రాల్లో పాల్గొని విలువైన ప్రసంగాలు కూడా చేశారు. ఉపాధ్యాయ శిక్షణ కోసం నిర్వహించిన ప్రశ్నావలీ తయారీలో ప్రిపరేషన్ ఎడిటర్ గా బాధితులు కూడా నిర్వహించారు. అంతేకాకుండా ఓపెన్ స్కూల్స్ సిలబస్ లో కూడా విలువైన పుస్తకాలు రాశారు అదేవిధంగా మన టీవీలో కూడా తిరుపతి నాయుడు చెప్పిన 20 పాఠాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే డీఈవో తిరుపతి నాయుడు సాధించినవి సాధించాల్సినవి మరి లేవని చెప్పాల్సి వస్తుంది. ఇలాంటి విశిష్ట వ్యక్తులు నేటి సమాజంలో ఉండడం నేటి తరానికి ముందు తరాలకి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు మేధావులు విద్యావేత్తలు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు కొనియాడుతున్నారు. డీఈవో తిరుపతి నాయుడు పలువురు ఉపాధ్యాయులకు ఒక ఆణిముత్యం గా రోల్ మోడల్ గా ఉన్నారు అన్నంలో అతిశయోక్తి కాదు.

# బుచ్చింపేట దాహార్తి తీర్చండి



**పార్వతీపురం రూరల్ ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్):** మండలంలోని డోకి శీల పంచాయతీ పరిధిలో గల బుచ్చింపేట గిరిజన గ్రామంలో దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మంగళవారం ఆ గ్రామాన్ని సిపిఎం పార్టీ నాయకులు పి సంఘం సందర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న తమకు తాగేందుకు త్రాగునీరు అందించడంలో గత వైసిపి నేటి కూటమి ఘోరంగా విఫలమయ్యాయని ప్రజలు ఆరోపించారు. సుమారు వంద గడప ఉన్న తమ గ్రామానికి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందడం లేదని దీంతో నేలనూతులను బావులను ఆశ్రయించి కలుస్త నీరు త్రాగే రోగాలు కీళ్ల నొప్పుల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో గల చిన్నపాటి రక్షిత మంచినీటి ట్యాంకులు దిష్టిబొమ్మలా ఉండడం తప్ప తమ దాహార్తిని తీర్చడం లేదన్నారు నాయకులకు అధికారులకు విషయాన్ని తెలియజేస్తే హడావిడి చేయడం తప్ప పరిష్కారం చూపడం లేదని వేసవి వస్తున్న నేపథ్యంలో ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నమన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇంటికి ఒక కొళాయి చొప్పున కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు సరఫరా చేయడం మరిచారని ఆరోపించారు. దూకి సేల నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా కొళాయిల ద్వారా త్రాగునీరు రావలసినప్పటికీ, వారానికి ఒక్కరోజు కూడా నీరు రావడంలేదని ఈ విషయంలో ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి తమ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.


# నీటి తొట్టె పనులు ప్రారంభించిన ఎంపీడీవో



**మక్కువ, ఏప్రిల్ 1, (మేజర్ న్యూస్) :** మూగజీవాలకు దాహార్తి తీర్చుకునే నీటి తొట్టె పనులను ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి మంగళవారం ప్రారంభించారు. మక్కువ మండలంలోని మూలవలస గిరిజన గ్రామంలో పశువుల దాహార్తి తీర్చుకునేందుకు ఉపయోగపడే నీటి తొట్టె పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమి పూజ చేసి నీటి తొట్టె పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మక్కువ మండలంలో పనసభద్ర , కొయ్యాన్నపేట , కోన , మార్కొండపుట్టి , చెముడు , నంద , దేవరశిర్లాం , సరాయవలస , శీబిల్లి పెద్దవలస తో పాటు మక్కువ పంచాయితీలలో మంజూరైన 12 నీటి తొట్టెలు మంజూరయ్య ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మంజూరయ్యండి తొట్టెల పనులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల సహకారంతో త్వరగా పూర్తిచేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శంబంగి ఈశ్వరమ్మ, ఈసీ వెంకటలక్ష్మి, టీఏలు, ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు భీమాతో భరోసా

చీపురుపల్లి ఏప్రిల్ 1 మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భీమాతో భరోసా కల్పించి పార్టీ అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలోని రాయవలస గ్రామ పంచాయతీ పరిధిలోని రేగిడిపేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతోందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల భీమా వర్తింప చేయడంతో పాటు కార్యకర్తల సంక్షేమం, వారి పిల్లల విద్య కోసం అనేక కార్యక్రమాలను పార్టీ అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, లక్ష్మణ, గుసిడి రమణ, సూరి, గడే సన్యాసప్పల నాయుడు, రామచంద్రుడు, వి శ్రీనివాసరావు, మణికంత, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పలు గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు పింఛన్లు అందజేశారు.



పాఠశాలలను పరిశీలించి విద్యార్థులకు సకాలంలో నీటిని అందించే విధంగా మూడు దఫాలు విరామం ఇవ్వాలని ఆయన సూచించారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి.

**ఆప్కాస్ స్థానంలో ప్రయివేటు ఏజెన్సీలకు స్థానం కల్పించవద్దు.**

**మున్సిపల్ కార్మికులు డిమాండ్.**




పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,ఆప్కాస్ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలకు స్థానం కల్పించవద్దని స్థానిక మున్సిపల్ కార్మికులు కోరారు.మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చి గత ప్రభుత్వం పని చేయించిందని,ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మరల పాత విధానంలో ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించాలని ఆలోచిస్తోందని,ఈ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీలలో భాగంగా మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి,మున్సిపల్ యూనియన్ నాయకులు యస్ వెంకటి,బి కుర్మారావు.సి హెచ్ మురగన్,యం రవి తదితరులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం శాశ్వత పనులలో శాశ్వత నియామకాలు ఉండాలి,అందుకే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులను ప్రయివేట్ ఏజెన్సీల దోపిడీకి గురి చేయాలని చూస్తే పోరాటం ఉధృతం చేస్తామని,మరో సమ్మెకు కూడా సిద్ధమేనని హెచ్చరించారు.గత సమ్మె కాలంలో లోని ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.చనిపోయిన, రిటైర్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.కాశీబుగ్గ లోని కోట్ని గురుమూర్తి షాపింగ్ కాంప్లెక్స్ నుండి సంత మైదానం, భగవతి థియేటర్ రోడ్,ఓల్డ్ ఎన్ హెచ్ 5, మూడు రోడ్ల కూడలి మీదుగా పాతబస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్,బాలకృష్ణ,తిరుపతి,శంకర్,కిషోర్, సీతమ్మ,గులాబీ,శకుంతల,సావిత్రి తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు నియంత్రణ కు మొక్కలు దోహదం.



పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాధరావు.**

ఉష్ణోగ్రతలు నియంత్రణ కు మొక్కలు దోహదపడతాయని పలాస మండలం కాంట్రగడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్యాకుల.గురునాధరావు అన్నారు.పలాస మండలం కాంట్రాగడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బాదం,కదంబ,చెర్రీ మరియు ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను గ్రీన్ ఆర్మీ సభ్యులు నాటారు.ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ,ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల.గోపాల్ మాట్లాడుతూ వేసవి వేడి తగ్గాలన్న,వాతావరణ కాలుష్యం సమతుల్యం కావాలన్నా,ఋతువులు క్రమం తప్పకుండా ఉండాలన్న,మొక్కలు నాటాలని కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూ కాలుష్యాన్ని నివారించాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు మల్యాకుల. గురునాధరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని దీన్ని ఒక సబ్జెక్టుగా చేర్చి పిల్లలకు బోధించాలని కోరారు.ప్రతి పిల్లవాడి జన్మదిన రోజున స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ నాయకులు లొడగల.కామేశ్వరరావు, అంగన్వాడి కన్యాకుమారి తోపాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకులు నిర్ణయాలు వల్ల రాష్ట్రం నుంచి పరిశ్రమ తరలి పోయాయి



**గత ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పని దుస్థితి**

**యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం**

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: రాష్ట్రంలో గత పాలకలు అనాలోచిత నిర్ణయాలు కారణంగా ఉన్న పరిశ్రమలు తరలిపో వడమే కాకుండా, కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పరిస్థితి గత ఐదేళ్లలో జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ స్వప్నిల్దినకర్ పుండ్కర్తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా తొమ్మిది నెలల్లో రాష్టనికి రూ .7 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి థృఢ సంకల్పంతో ఉన్నారని అందుకు తగ్గట్టుగానే పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి అవకాశాలు సాధ్యమని గుర్తించామని, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మా రంగానికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, ,పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అందుకు చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. విద్యతోపాటు ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గానికి ఒక చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తద్వారా పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని జిల్లాలోని యువతకి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వెల్లడిరచారు. పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు యువతకు ఆయా ప్రాంతాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సుమారు 36 సంస్థలు రావడం సంతోషంగా ఉందని అన్నారు. వచ్చిన అవకాశాలను యువత అంది పుచ్చుకొని ఆయా రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయికుమార్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, తహసీల్దార్ ఆర్. అప్పలరాజు, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోషి, తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు



# దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు

మెలియాపుట్టి. ఏప్రిల్ 01. మేజర్ న్యూస్.....

మెలియాపుట్టి మండలం పెద్దమడి గ్రామంలో పశువుల త్రాగు నీటి తోట్ల నిర్మాణాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ.. వేసవిలో మనుషులకు నీరు దొరకడం కష్టంగా ఉండగా పశువులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు.వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు పశువుల నీటి తొట్టెలు నిర్మించడం పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని గ్రామాలలో పశు వులు త్రాగేందుకు నీటి తొట్లు నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా పినకాన



నందిగాం:ఏప్రిల్ 01: మేజర్ న్యూస్.

టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా నందిగాం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,ప్రముఖ సీనియర్ న్యాయవాది పినకానా అజయ్ కుమార్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక పట్ల టెక్కలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోళ్ల లావకుమార్ మరియు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదిగి న్యాయవాది వృత్తికి న్యాయం చేస్తూ ,ప్రతి ఇంటికి న్యాయం చేరే విధంగా సహాయ పడాలని కొనియాడారు.

## తల రాత మారని ఆఫీషియల్ కాలనీ.

**కాలువలు లేక ఎక్కడ మురుగు అక్కడే.**

**పంచాయతీ పట్టించుకోక పోవడంతోపరి శుభ్రం చేసిన వీధి వాసులు.**



కొత్తూరు ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ ) పేరు ఆఫీషియల్ కాలనీ. పేరు గొప్ప , ఊరు దిబ్బ అన్న సామెత తెలియని వారిండరు. ఈ కాలనీ పేరు ఆలకిస్తే, బయట వారు ఎంతో సుందరం గా ఉంటుందని అనుకొంటారు. కాలనీ లోపలకు వెళ్లి చూస్తే రోడ్లు పై మురుగు నీరు పలు వీధులలో దర్శన మిస్తుంటుది.కాలువలు నిర్మాణంచేపట్టి మురుగు సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు పలుసార్లు పంచాయతీ %శీ% సహా మండల పరిషత్ అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లినా పట్టించుకొనే వారు కరువైయ్యారు. ఐతే కాలనీ వీధుల్లో గల చెత్తను మాత్రం రోజు తప్పించి రోజు గ్రీన్ అంబాసిడర్లు తొలగిస్తున్నారు. కాలనీ లో ఇండ్ల నిర్మాణం నిబంధనలు మేరకు చేపట్టక పోవడం తో మురుగు కాలువలు నిర్మాణం సమస్య గా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అగ్నిమాపక కార్యాలయం ఎదురుగా ఉన్న వీధికాలువ లో ప్లాష్టిక్ వ్యర్థ్యాలు పేరుకు పోవడంతో మురుగు నీరు స్తంభించి పోయింది. ఇండ్ల నుండి వచ్చే మురుగు కాలువలు ద్వారా బయటకు వెళ్లేమార్గం లేక వీధి వాసులుగత నాలుగు రోజులు నుండి పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు పట్టించుకోనక పోవడం ఇండ్ల యజమానులు స్వచ్చంద పాల్గొని కాలువలు శుభ్రం చేసి వ్యర్థాలు బాటకు తొలగించారు. వీధిలో ఉన్న కల్వర్ట్ పైన వేసిన సిమ్మెంట్ పలకలు తొలగించి ప్లాష్టిక్ వ్యర్థాలు తొలగించి మురుగు నీరు బయటకు వెళ్లే విధంగా శుభ్రం చేశారు. వీధినిండా నాయకులు ఉన్నా మురుగునీరు కాలువలు మాత్రం శుభ్రం చేసే వారు కన్పించడం లేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. అధికార యంత్రాంగం స్పందించి మురుగు కాలువలు నిర్మాణం చేపట్టి మురుగు సమస్యలు పరిష్కరించాలని ఆఫీషియల్ కాలనీ వాసులు కోరుతున్నారు.




## జీవీఎంసీ భీమిలి పరిధి లో
## పింఛను పంపిణీ కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 01,మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, జోన్-1, భీమిలి పరిధిలో తేదిః 01.04.2025 న ఉ.గం. 7.00 ని. నుండి ఫించనులు పంపిణీ కార్యక్రమము జరిగింది.జోన్-1 భీమిలి పరిధిలో మొత్తం పెన్షన్లు 8520, అమౌంట్ 3,68,86,000కు గాను మంగళవారం 7977, అమౌంట్ 3,43,92,500 (93.63%) పెన్షన్స్ బట్వాడా చేయటం జరిగింది.ఈ పెన్షన్లు కార్యక్రమంలో శ్రీమతి పి. ప్రేమ ప్రసన్న వాణి, జోనల్ కమీషనరు మరియు ఎపిడి వి కె దొర,ఇతర జోనల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొనినారు.

## శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మాణం
### 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దర్శించుకున్న సభాపతి అయిన అయ్యన్న పాత్రుడువారు సతీమణి పద్మావతి కుమారుడు విజయ్



గొలుగొండ ఏప్రిల్ 1 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గుండుపాల పంచాయతీ శివారు జి కొత్తూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మాణం చేసి 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన సతీమణి పద్మావతి కుమారుడు చింతకాయల విజయ్ అమ్మవారిని దర్శించుకుని విశిష్ట పూజలు నిర్వహించారు అనంతరం జి కొత్తూరు గ్రామం మాజీ ఎంపీటీసీ రవివర్మ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ ఎన్నికల్లో అయ్యన్న పాత్రుడు నుభారీ మెజార్టీతో గెలిపించినందుకు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారికి వెండి కిరీటం తయారు చేయించామని ఆ కిరీటం ఖరీదు 2లక్షలు రూపాయలు అని రవివర్మ తెలిపారు కిరీటాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వారి సతీమణి పద్మావతి కుమారుడు విజయ్ వారి చేతుల మీదుగా శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారికి అలంకరించారని వెల్లడించారుఅనంతరం స్పీకర్ వారి దంపతులకు రవివర్మ అమ్మవారి చిత్రపటం అందజేసి సాలువాతోసత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ సంఘం డైరెక్టర్ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న సూర్యచంద్ర టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

## అనీమియా వ్యాధి గ్రస్తుడు కి పెన్షన్ పంపిణీ.

నందిగాం: ఏప్రిల్ 01. మేజర్ న్యూస్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారి ఆదేశాల మేరకు ఈ రోజు సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న గొల్లవూరు పంచాయతీ గొల్లవూరు గ్రామస్తులు టెక్కలి లక్ష్మినారాయణ కు %ఐవీఎూ% స్కీమ్ క్రింద 10,000 రూపాయలు %చీ=% భరోసా పెన్షన్ ఈరోజు గొల్లవూరు పంచాయితీ సర్పంచ్ శ్రీమతి జీరు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఐ టి డి పి మండల అధ్యక్షులు డొంకాన లీలకుమార్ మరియు గ్రామ పెద్దల, సచివాలయ సిబ్బంది సమక్షంలో అందించడం జరిగింది.

# శ్రీ ప్రకాష్ వారిచే అరట్లకోటలో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన హోంమినిస్టర్ అనిత

పాయకరావుపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్.

శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల పూర్వ ట్రెజరర్ కీర్తిశేషులు కె. రామకృష్ణారావు జ్ఞాపకార్థం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహా రావు అరట్లకోట గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 లక్షల రూపాయల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు.రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత మంగళవారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల శుద్ధమైన నీరు తాగాలనే ఉద్దేశంతో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం ఆనందదాయకమని,భవిష్యత్ లో అయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె తెలిపారు.విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఇది మూడవ వాటర్ ప్లాంట్ నిర్మాణమని గతంలో పి.ఎల్ పురంలో,గుంటపల్లి లోనూ ఇప్పుడు అరట్లకోట లోనూ నిర్మించామని అయన తెలిపారు.అనంతరం హోం మంత్రి వంగలపూడి అనితను శ్రీ



ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి. కె.నరసింహారావు జ్ఞాపిక తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి,జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్,గ్రామ సర్పంచ్ అప్పలనర్స,కట్టా శ్రీను,శ్రీ ప్రకాష్ అద్యాపకులు,విద్యార్ధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు సిసి రోడ్లనుప్రారంభించిన హోం మంత్రి వంగలపూడి అనిత.



పాయకరావుపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్.

పాయకరావుపేటలో మంగళవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు.ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పాయకరావుపేట పట్టణంలో షీలా నగర్, దేవినగర్,పీర్ల పంజా వీధుల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను హోం మంత్రి ప్రారంభోత్సవం చేశారు. పాయకరావుపేట బృందావనం కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మంత్రి అనిత ముచ్చటించారు.అనంతరం అంగన్వాడి సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అరట్లకోట గ్రామంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు నిర్మించిన వాటర్ ప్లాంట్ ను,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును హోం మంత్రి ప్రారంభించారు.గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెదిరెడ్డి చిట్టిబాబు,గెడ్డం బుజ్జి,తోట నగేష్,పెదిరెడ్డి శ్రీను, గూటూరు శ్రీనివాస్,యాళ్ళ వరహాల బాబు,మజ్జూరి నారాయణరావు,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బైపల్లి సోమేశ్ కు డాక్టరేట్ అవార్డు

ఆరిలోవ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

విశాలాక్షి నగర్ కి చెందిన బైపల్లి సోమేశ్ గురుస్వామి కు డాక్టరేట్ అవార్డు పురస్కారం సోమవారం విశాలాక్షి నగర్ లో ఉన్న పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'డే స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ టెక్సస్' యూ ఎస్ ఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. గత 27 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరిస్తూ అయ్యప్ప సేవ చేస్తూ శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ శ్రీ భక్త తుకారాం రామాలయంలో కార్తీక మాసంలో ప్రతిరోజు సుమారుగా 2000 మందికి పైగా అన్నదానం చేస్తూ స్వామివారికి నిత్యం సేవ చేస్తూ ఉంటారని, అన్నదాన ప్రభువు అంకితుడిగా గుర్తించి సంస్థ వారు గౌరవ డాక్టరేట్ పురస్కారం అందిస్తూ ఇలాంటి సేవలు ఇంకా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని కోరుతూ ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ ప్రసాద్, శ్రీ భక్తతుకారం రామలిమాలయ అధ్యక్షులు హరికృష్ణ, వెల్లూరి భాస్కర్, నమ్మి



అప్పలరాజు, లక్ష్మి, ఆదిమోహన్ రెడ్డి గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

ఆరిలోవ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు12 వ వార్డు, లీలా సుందరయ్య నగర్ లో పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు సచివాలయ సిబ్బందితో కలిసి అర్హులైన వృద్ధులకు,వితంతువులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేశారు . పెన్షన్ పొందినటువంటి ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి, లీలా సుందరయ్య నగర్ పౌర సంక్షేమ



సంఘం అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,వాణిజ్య విభాగం కార్యదర్శి రేపాక బసవదేవుళ్ళు,పందిరి నర్సింగు, రావి శ్రీనివాసరావు, లోలుగు రామనాయుడు దంతం రాజు సచివాలయ సిబ్బంది కిషోర్, యాసిన్, పద్మ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

గొలుగొండ ఏప్రిల్ 1 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గుండుపాలగ్రామం పంచాయతీలో ఏప్రిల్ ఒకటో తేదీన ఎన్టీ ఆర్. పెన్షన్ కార్యక్రమంలో సభాపతి అయిన చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు అనంతరం నిర్వహించిన సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్న మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు పెన్షన్లు అందజేస్తున్నారని వీలైనంతవరకు ఒక్కరోజులోనే పెన్షన్లను పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు గుండుపాల గ్రామంలో మొత్తం 626 మందికి పెన్షనరు ఉన్నారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల 7 8 వేల మందికి పెన్షన్లు అందజేస్తుండగా ప్రతి నెల కు పెన్షన్లు అయ్యే ఖర్చు 700 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 56 వేల మందికి పెన్షన్లు పొందుతుండగా నెలకు 108 కోట్లు రూపాయలు ఖర్చవుతుంది నర్సీపట్నం నియోజవర్గంలో41లి528 మందికి పెన్షన్లు అందుతుండగా నెలకు 18 కోట్ల 50 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుంది అని అన్నారు గొలుగొండ మండలంలో8.493 మందికి పెన్షన్లు అందుతుండగా నెలకు 3కోట్ల 53 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని వివరించారు గ్రామంలో అభివృద్ధి లో భాగంగా గుండు పాల గ్రామానికి 23 లక్షలతో3%ఎఎ% రోడ్లు కొత్తూరు గ్రామమునకు 16 లక్షలతో 2%జజ% రోడ్లు పూర్తి చేసినట్లు తెలియపరిచారు గుండుపాల పంచాయతీకే 8 నెలలు లో 39 లక్షల తో సిసి



రోడ్లు వేశామని మిగిలిన 8రోడ్లులో ఈ సంవత్సరం 4 రోడ్లు వచ్చే సంవత్సరం మిగిలిన 4 రోడ్లు పూర్తి చేస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు గొలుగొండ మండలంలోని గ్రామాలలో 170 సిసి రోడ్లకు 9 కోట్ల 73 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు ఇప్పటివరకు నియోజకవర్గంలో 84 కోట్లు 45 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజవర్గ జనసేన ఇన్చార్జి వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర ఆర్డీవో వివి రమణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడ గర్ల నాని బాబు మాజీ సర్పంచ్ గుమ్మడి చిన్నారావు పాడిశెట్టి రమణారావు మర్రి రామకృష్ణ ఎల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు మరియు మండల నాయకులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

# సిసి రోడ్లు డ్రైనేజీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



లివి మాడుగుల మేజర్ న్యూస్ మాడుగుల మండలంలో పలు పంచాయతీలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు వాడపాడు లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గోకుల్ షెడ్ పిచ్చెట్టి నాగేశ్వరావు రైతు కు మంజూరు చేసిన షెడ్ ప్రారంభించారు అదేవిధంగా ఎం కృష్ణాపురం గ్రామంలో 32 లక్షలతో %వీ+చీ=జు+టా% గ్రాండ్ తో సిసి రోడ్లు డ్రైనేజీలు ప్రారంభించారు అదే విధంగా కింతలి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు జల జీవన వాటర్ ప్లాంట్ ప్రారంభించారు అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ కింతలి గ్రామంలో 32 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీలు ప్రారంభించ మన కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలో. మన నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా సంక్షేమ పథకాలన్నీ తప్పకుండా అమలు చేస్తున్నారని మహిళలకు ఫ్రీ బస్సు త్వరలో ప్రారంభిస్తారని రైతు భరోసా ద్వారా రైతుల కు మే జూన్ కల్లా రైతు అకౌంట్లో డబ్బులు పడతాయి అన్నారు దీపం పథకం లొ ప్రతి ఒక్కరి అకౌంట్లో డబ్బులు పడతాయి అన్నారు ఎంపీటీసీ సన్యాసి నాయుడు కింతలి కీ కళ్యాణ మండపం మంజూరు చేయమనీ అడగగా శాసనసభ్యులు త్వరలోనే మంజూరు చేస్తానని అన్నారు కింతలి లొ సీఎం రిలీఫ్ ఫండ్ లో 1,44,000 బాధితులకు అందజేశారు అదే విధంగా కొత్త పెన్షన్లు అందజేశారు ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ లో సిబ్బందితో మాట్లాడారు ఈ కార్యక్రమం లో మాడుగుల ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు జన సేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శివాజీ క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ ఒమ్మలి మాజీ సర్పంచ్ సన్యాసిరావు జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుత రావు కింతలి సర్పంచ్ మై చర్ల భవాని ఎంపీటీసీ మై చర్ల సన్యాసి నాయుడు ఎం కృష్ణాపురం సర్పంచ్ వడ్డాది చామంతి దేవి మండలంలో వివిధ శాఖ అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో ఏపీ వో పీ ఓ వివిధ శాఖ అధికారులు టిడిపి జన సేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు

## విడిది గృహాల ఏర్పాటుతో ఉపాధి

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

డుంబ్రిగుడ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:-

పర్యాటకులకు ఆహ్లాదం కలిగేలా విడిది గృహాలను ఏర్పాటు చేసుకుంటే ఉపాధికి ఊతమిచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పీటీజీ గిరిజనులకు సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్యం పర్యటన నేపథ్యంలో పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడు, కోసంగి గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సమావేశానికి స్థల పరిశీలనతోపాటు జాతీయ రహదారికి అనుకుని వాలీబాల్ మైదాన ప్రాంగణంలో వాహనాల నిలుపుదల స్థలాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్బర్దర్తో కూడిన ఉన్నత యంత్రాంగం సందర్శించారు. పెదపాడులో జన్మన్ గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో ఆయన మాట్లాడ్లారు. గృహాలను త్వరితగతిన నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారికి అనుకుని ఉన్న ఈ గ్రామంలో జన్మన్ గృహాలు నిర్మితమయితే



పాత ఇళ్లకు సొబగులు కల్పించి స్థానికంగా ఉపాధి కల్పించుకుంటే ఆదాయాన్ని పెంపొందించకుంటారని గిరిజనులకు సూచించారు. కోసంగి గ్రామంలో తాగునీటి సౌకర్యం లేక గెడ్డ నీటితో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు విన్నవించారు. స్పందించిన ఆయన తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, వీఆర్వో సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## డొకరపేట రామాలయం 9వ వార్షికోత్సవం

భీమునిపట్నం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : భీమునిపట్నం మండలం సింగన్న బంధ గ్రామపంచాయతీ డొకరపేట రామాలయం 9వ( తొమ్మిది)వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం 5 గంటల నుండి బుధవారం ఉదయం వరకు "హరి రామ సంకీర్తన" జరుగుతుంది. అనంతరం వేద పండితులచే శ్రీ సీత రాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమరాధన కార్యక్రమం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి మా తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నమని డొకరపేట రామాలయం ధర్మకర్త గాడు వెంకటప్పడు భీమునిపట్నం జడ్పిటిసి మరియు ఆలయ కమిటీ తెలిపారు.


## అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని ఆందోళన



డుంబ్రిగుడ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:-

మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని ఆ గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. సచివాలయంలో ర్యాలీగా వెళ్లి అక్రమ కట్టడాలను నిలపుదల చేసి గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం డుంబ్రిగుడలోనితహసీల్దార్ కార్యాలయంలో బైఠాయించి ఆర్ఐ కోటికు వినతి పత్రాన్ని అందజేశారు. రామునాయుడు, దేవినాయుడు, చిరంజీవి, నర్సయ్య, కామరాజు, వరుణ్ మాట్లాడారు. నిభందనలకు విరుద్ధంగా గిరిజనేతరులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా అక్రమ కట్టడాలు జరుగుతున్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వారన్నారు. ఇప్పటికైన అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం.



నరసన్నపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ : అధైర్య పడవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటామని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న వనితమండలం పంచాయతీ , గజపతినగరం గ్రామానికి చెందిన దుంగ రాములమ్మకు వైద్య ఖర్చు నిమిత్తం రూ.60,600/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసిన చెక్కును శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మరియు మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు,మెండ రాము , మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ

### -మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్

ఆమదాలవలస, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో ఐజేనాయుడు కాలనీ, పాతిన వారి వీధి, మోనంగి వారి వీధి ప్రాంతాల్లో మంగళవారం పంపిణీ చేయు పెన్షన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం పెన్షన్ పంపిణీ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి ఇంటికి సచివాలయం సిబ్బంది వచ్చి పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయం నుంచి పంపిణీ జరిగేలా ప్రభుత్వం తగిన యాప్ ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా పంపిణీ చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఎంజిఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 01. మేజర్ న్యూస్....

కూటమి ప్రభుత్వం విద్యుక అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల చదువుకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు,యూనిఫాం అందిస్తున్నారని తెలిపారు. పేద పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలతో పాటు,నోట్ బుక్స్ కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అలాగే గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని నాడు నేడులో ప్రభుత్వ కళాశాలకు,స్కూళ్లకు పనులు ఏమీ జరగలేదన్నారు. నాడు నేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చేశామంటూ మాజీ సీఎం జగన్ డబ్బు కొట్టుకున్నారని విమర్శించారు. అలాగే కాలేజీ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని,కాలేజీ పరిసరాలకు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ పెన్షన్లు అందజేసిన కూటమి నాయకులు.



నరసన్నపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో నూతనముగా మంజూరైన పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కృష్ణ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభాగ్యులను ఆదుకునేందుకు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కలిగిన భర్త మరణించిన భార్యకు వెంటనే పింఛను అందించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని దానిలో భాగంగా ప్రస్తుతం మేజర్ పంచాయతీ పరిధిలో ఈ కుటుంబ పెన్షన్ ను పంచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.

# మొగిలిపాడు రహదారి విస్తరణ చేపట్టాలి.

**పలాస లో ట్రాఫిక్ వల్ల ప్రమాదాలు ఎక్కువ.**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ.**



పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కీలకమైన కేటి రోడ్డు విస్తరణలో భాగంగా మొగిలిపాడు నుంచి పలాస ఇందిరా చౌక్ వరకు యుద్ధ ప్రాతిపదికపై ప్రభుత్వం రహదారి విస్తరణ పనులు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ..గత ప్రభుత్వంలో కాశీబుగ్గ మూడు రోడ్లు జంక్షన్ నుంచి పలాస ఇందిరమ్మ జంక్షన్ వరకు మాత్రమే రహదారి ఆధునికరించినప్పటికీ,మొగిలిపాడు నుంచి ఇందిరా చౌక్ వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ఇరుకైన రహదారి వల్ల నిత్యం వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని,అందువల్ల పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంలో పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘాన్ని మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని,జాతీయ రహదారి నుంచి మొగిలిపాడు మీదగా పలాస కు వాహనాల రాకపోకల వల్ల నిరంతరం ట్రాఫిక్ జామ్ కొనసాగుతుందని,ముఖ్యంగా ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,జీడి పరిశ్రమలకు వెళ్లే కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,వ్యాపారులు,ఇతర అసంఘటిత రంగ కార్మికులు,ప్రభుత్వ ఉద్యోగులు ఈ రహదారి గుండా రాకపోకలు సాగించడం వల్ల వాహనాల రద్దీ తో పలాస ప్రాంత%శీ% ఉదయం పూట పద్మవ్యూహం వలె ట్రాఫిక్ స్తంభించిపోతూ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు తక్షణం ఇందిరమ్మ జంక్షన్ నుంచి మొగిలిపాడు వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టాలని,అందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చొరవ చూపాలని బద్రి సీతమ్మ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ హయాంలో గ్రామీణ వైద్యం కరువు దేశం నేత ప్రసాదరావు వెల్లడి.

కొత్తూరు ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ ) వైసీపీ ప్రభుత్వ హయాం లో గ్రామీణ వైద్యం పట్ల నిర్లక్ష్యం వహించడం తో గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం వైద్యం కరువైందని తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మండలం లోని కురిగాం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ఇరవై వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా గ్రామస్తులు ,వైద్య ఆరోగ్య సిబ్బంది సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తులసీ వర ప్రసాదరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు కాగా పాలకొండ తరలి పోయినప్పుడు అప్పటి వైసీపీ నేతలు అడ్డుకోలేక పోయారని, ఈ ఆసుపత్రి తరలి పోవడం వల్ల కొత్తూరు మండల గ్రామీణ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు కరువాయ్యాయని ఆయన అన్నారు. కొత్తూరు లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు కోసం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృషి చేస్తున్నారని అన్నారు.కురిగాం ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో




ఉత్తమ ఆసుపత్రి గా తీర్చి దిద్దిన డాక్టర్స్ కు, సిబ్బందిని అభినందించారు.గతం లో ఈ ఆసుపత్రి లో పని చేసిన డాక్టర్లు తాము పనిచేసిన రోజులను గుర్తు చేసుకొన్నారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి పనిచేస్తున్న పెద్దిన ప్రసన్న కుమార్ అధ్యక్షత వహిహించిన కార్యక్రమంలో బదిలీ వెళ్ళిన డాక్టర్ సందీప్ ను వర ప్రసాదరావు సన్మానించారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. సమావేశానంత రం ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ప్రసాదరావు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్స్, సిబ్బంది ,108 సిబ్బంది, మరియు 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాడ చీపురుపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి




పరవాడ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:

భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలంటే పరిశుభ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి పిఎస్ గిరీషా అన్నారు. మంగళవారం మండలంలో గల వాడ చీపురుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఇంటింటి కి చెత్త బుట్టలను పంపిణీ చేశారు.

### జిల్లా ప్రత్యేక అధికారి గిరీష

స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని, కాలువలలో చెత్తను వేయవద్దని, ఇంటిలో చెత్తను వేరుచేసి తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయ తీ సిబ్బందికి అందించాలని, పొడి చెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శాచి దేవి, ఎంపీడీఓ. కె ధర్మారావు, తహసీల్దార్ అంబేద్కర్, వెలుగు ఈవో రంగారావు,పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ మాస్వరపు అప్పలనాయుడు, సర్పంచ్ శివలింగ లక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీను, కార్యదర్శి అచ్యుతరావు,పరవాడ మండలం టి డి పి అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవికి గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా - జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: మండలంలో

వేసవికి గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట త్రాగునీటి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని జెడ్పిటిసి దొండా రాంబాబు తెలిపారు. సోమవారం వడ్డాదిలో త్రాగునీటి బోర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డాది మేజర్ పంచాయతీకి 10 బోర్లను తన జడ్పిటిసి నిధుల నుండి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అవసరమైన చోట ఆయా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అందరికీ ఉపయోగపడే చోట నిర్మిస్తున్నామన్నారు. తన జడ్పిటిసి గ్రాంట్ నిధులను ఎక్కువగా త్రాగునీటి బోర్ల ఏర్పాటుకే వెచిస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, విజయరామరాజుపేట సర్పంచ్ విజయకుమార్, నాలం రామునాయుడు, చింతల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిపి రైతు బజార్ను తనిఖీ చేసిన ఉన్నతాధికారులు.



విశాఖపట్నం, ఏప్రిల్ 1.

నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్ను ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. వారు రైతు బజార్లోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వారికి అందుబాటులో ఉన్న రవాణా సదుపాయాలు, వారి ఉత్పత్తుల ధరలు తదితరాలను అడిగి తెలుసు కున్నారు. రైతు బజార్లలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సిబ్బంది కనకరాజు, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## హెూసింగ్ శాఖ ప్రగతిపై ఎమ్మెల్యే శిరీష సమీక్ష.



పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

పలాస నియోజకవర్గంలోని హౌసింగ్ శాఖ ప్రగతి పై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస లో గల ఆమె కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ స్టేజిలు,కూటమి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన బిల్లులు తదితర అంశాలపై ఆరా తీశారు.ఇంటి స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మొదటి ఫేజ్ లో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నది... అందులో అర్హులెంతమంది ఉన్నారనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,హౌసింగ్ ఈఈ నరసింగరావు,డీఈ వి. వి. సత్యవతి, మందస,వజ్రపు కొత్తూరు,పలాస రూరల్, పలాస అర్బన్ ఏఈలు దినేష్,సాయికిరణ్, మణికంఠ,రాజ్ మోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2025 26 సంవత్సరానికి ఎన్ఆర్ఈజీఎస్ వంద రోజులు పనులను సద్వినియోగం చేసుకోండి.

**జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు: ఆర్. పూర్ణిమ దేవి.**



కే కోటపాడు, ఏప్రిల్ 01 (మేజర్ న్యూస్)

కే కోటపాడు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా , నూతన ఆర్థిక సంవత్సరం 2025 -26 ప్రారంభం తరుణం లో పనులను ప్రారంభించడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. పూర్ణిమ దేవి అన్నారు. మంగళవారం మండలంలోని వారాడ గ్రామ పంచాయతీ నందు పంట కాలువల పనిని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. పూర్ణిమా దేవి పంట కాలువల పనిని ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ 100 రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరియు రోజుకు కనీస వేతనం 307 రూపాయలు వచ్చేటట్టు పనిచేయాలని చెప్పారు . ఫారం పాండుల యొక్క ఉపయోగమును వివరించి , అత్యధికంగా ఫారం పాండులను గుర్తించి , పని చేయాలని సూచించారు . ఈ కార్యక్రమములో ఎంపీడీవో సాంబ శివరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు , ఈసీ జె. కుమార్ , టి ఏ లు, ఎఫ్ ఎ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు .

# కుటమి ప్రభుత్వంకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ముఖ్యం


**ఎమ్మెల్యే కొణతాల**



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 నేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలే ముఖ్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు మంగళవారం అనకాపల్లి మండలంలో గల చింత నిప్పుల అగ్రహారంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమములో భాగంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేయవలసిన న్యూవాటర్ పశువుల తోట్టె ల పనులు, మరియు (భూమిపూజ) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మేతకు వెళ్ళిన పశువులకు నీరు దొరకక చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉండేవి అని దీన్ని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాలలో పశువుల నీటి తొట్టెలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ పశువుల నీటి తొట్టెను ప్రతి గ్రామంలోనూ కూడా పశువులకు ఎక్కువగా సంచరించే ప్రాంతంలో నిర్మించుకోవాలని నాయకులకు సూచించారు, అదేవిధంగా పశువులు ను కట్టుకోవడానికి మినీ గోకులాలు ఇస్తున్నారని అన్నారు గ్రామంలో ఉన్న నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం పరిశీలించారు, ఫాం పాండ్ పనులను పరిశీలించారు... ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు, ఓటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసాతో నిరుపేద కుటుంబాలకు ఆసరా: ఎమ్మెల్యే శంకర్



గార, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:

ఎన్టీఆర్ భరోసాతో నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరా కలిగిందని పేద కుటుంబాలు కు సకాలంలో ఈ పింఛన్ల పంపిణీ జరగడం ప్రజలు ఎంత సంతోషిస్తున్నారని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం వాడాడ, అచ్చన్నపాలెం, రెడ్డిపేట , గ్రామాలలోమరియు పట్టణం లోని గుజరాతిపేటలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫించన్ ల పంపిణీ కార్యక్రమం గ్రామ గ్రామాల్లో పండగ వాతావరణం కొనసాగుతుందని, అనుకున్న సమయానికి కచ్చితంగా పంపిణీ జరుగుతుందనీ, ఇది ప్రభుత్వ లక్ష్యం అనీ తెలిపారు.

# పేదలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వం.



పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

పేదలకు ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న పేదప్రజలకు ఇంటి పొజిషన్ పత్రాలను మంగళవారం సాయంత్రం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తన దష్టికి వస్తే తక్షణమే తాగునీరు సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు.అయితే ఇంటింటికి కొళాయి ద్వారా నీటిని సరఫరా చేసేందుకు వీలుకాకపోవడం,పేదలకు పొజిషన్ పత్రాలు అవసరం కావడంతో దీనిపై అధికారులతో చర్చించి పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.ఇక నుంచి ఈ పత్రాల ద్వారా శాంతి నగర్ లో ఉన్న ప్రతీ ఒక్కరికి కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేసే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనితో తాగునీరు సమస్య ఈ ప్రాంతంలో పరిష్కారం అయినట్లయిందన్నారు.ఈ ప్రాంతంలో అన్ని వీధులకు సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని,పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సివల్ కమీషనర్ ఎన్.రామారావు, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు,లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు,దువ్వాడ శ్రీకాంత్,వార్డు ఇన్ చార్జీ రామక్రిష్ణ, బి.నాగరాజు,కొండే నరసింహులు,సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పెన్షన్లు అందజేసిన కూటమి నాయకులు.

నరసన్నపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో నూతనముగా మంజూరైన కుటుంబ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నేతలు మంగళవారం ఉదయాన్నే చేపట్టారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభాగ్యులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుటుంబ పెన్షన్ మంజూరు చేయడం వల్ల కుటుంబ పెద్ద మరణించిన కుటుంబానికి భరోసా కలుగుతుందని, దానిలో భాగంగా ప్రస్తుతం మేజర్ పంచాయతీ పరిధిలో కుటుంబ పింఛన్లు మంజూరైన వారికి పెన్షన్ అందించే కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆదివారం పేట వీదికి చెందిన వారణాసి జగదాంబ, బండి వీధికి చెందిన రుప్ప మీనాక్షి, పచోరి కాలనీకి చెందిన సాయిపల్లి ఈశ్వరమ్మ, శ్రీనివాస్ నగర్ కు చెందిన వైశ్యారాజు బాలామణి, భైరవిధికి చెందిన ఎర్రగళ్ల కళావతి లకు మంజూరైన కుటుంబ పెన్షన్ గత మూడు నెలలు కలిపి 12 వేల రూపాయలు అందజేశారు. నూతనంగా పెన్షన్ మంజూరైన వీరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ బాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, బెవర,



మాజీ ఎంపీటీసీ సభ్యులు, పీస కృష్ణ, జామి వెంకట్రావు, సరిపల్లి మధు, మేజర్ పంచాయతీ ఈవో పి ద్రాక్షాయిని, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు

## పశువులు పక్షులు కోసం వేసవికాలం నీటి ఎద్దడి నుండి కాపాడేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు

శ్రీకాకుళం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:

పశు, పక్ష్యాధులు కు వేసవికాలం నీటి ఎద్దడి నుండి కాపాడేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేసేందుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళం రూరల్ మండలం బైరువానిపేటలో మరియు గార మండలం వాడాడు పంచాయతీ అచ్చినపాలెం లో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు నీటి ఎద్దడి ఎండలు తీవ్రంగా ఉంటాయి కాబట్టి వాటిని ఎదుర్కొనేందుకు పశువులు పక్షులు సమస్త జీవకోటి జీవనాధారమైన నీటిని ఏర్పాటు చేసేందుకు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో కూడా నీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు.




పలాస,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తోపాటు మండల పరిధిలో అక్రమంగా మట్టి తరలిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పలాస మండల తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు.ఇటీవల కాలంలో మున్సిపాలిటీ,మండల పరిధిలో జెసిబిల సహకారంతో మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జోరుగా తవ్వకాలు జరిపి ఆయా ప్రాంతాలను ప్రమాదకరం గా తయారు చేస్తుండడంతో తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి ప్రత్యేకంగా దృష్టి సారించారు. సోమవారం అర్ధరాత్రి 11 గంటల నుంచి కంబిరిగాం జంక్షన్ వద్ద

**పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి.**

పోలీసులు,రెవెన్యూ సిబ్బందితో తహసిల్దార్ కళ్యాణ కావు కాసి మట్టితవ్వకాలు జరుపుతున్న జెసిబిలు, వాటిని తరలించేందుకు వినియోగిస్తున్న టిప్పర్లపై దాడులు నిర్వహించారు.ఈ విషయాన్ని గుర్తించిన జెసిబి యాజమాన్యాలు ఇతర మార్గాల ద్వారా తమ వాహనాలను మళ్లించినప్పటికీ ఆ దారిలో మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ ను పట్టుకొని సీజ్ చేశారు.అనంతరం పరారీ అయిన జెసిబిలను పట్టుకొని తమకు అప్పగించాలని కాశీబుగ్గ పోలీసులకు ఆదేశించారు.అంతే కాకుండా దొరికిన టిప్పర్ డ్రైవర్,యాజమానులను పిలింపించి ఏ జెసిబి దారులు మీకు ఈ రవాణా వ్యవహారం అప్పగించారు అనే దానిపై వారిని విచారిస్తున్నారు.ఈ మేరకు పగలు,రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలపై తహసిల్దార్ ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ తవ్వకాలు జరిగినా ఏ సమయంలో జరిగినా దాడులు చేసి వాహనాలను పట్టుకొని సీజ్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు.ఇదిలా ఉండగా కంబిరిగాం ప్రాంతంలో ఒక టవర్ ఉన్న ప్రాంతంలో,మరో చోట పైపు లేన్లు వెళుతున్న ప్రాంతంలో లోతుగా మట్టి తవ్వకాలు చేపట్టి అయా ప్రాంతాలు ప్రమాదకంగా మారడాన్ని గుర్తించామని తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు

# రాతల వివరాలు తెలిపితే 25 వేలు నగదు బహుమతి.

**: జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి .**

జలుమూరు ఏప్రిల్ 1 మేజర్ న్యూస్: జలుమూరు మండలం లోని మార్చి 29 తేది రాత్రీ వివిధ ఆలయల గోడలు పై రాసిన రాతలు కు సంబంధించిన వ్యక్తులు వివరాలు తెలియజేసిన వారికి 25 వేలు రూపాయలు నగదు పురస్కారాన్ని బహుమతి ప్రధానం చేయబడుతుంది జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ మంగళవారం సాయంత్రం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆలయాల గోడల పై రాసిన రాతలుకు సంబంధించిన వ్యక్తులు వివరాలు తెలియజేసి ప్రజలు పోలీసు వారికి సహాయ సహకారాలు అందించాలని అట్టి వివరాలు తెలియజేసిన వ్యక్తుల వివరాలని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లను.జిల్లా ఎస్పీ 6309990800.అదనపు ఎస్పీ క్రైమ్స్.. 6309990803,శ్రీకాకుళం టౌన్ డిఎస్పీ.. 6309990804నరసన్నపేట సీఐ 6309990815,జలుమూరు ఎస్సై 6309990848ఎస్బి సీఐ 6309990886





## మంత్రి సత్యకుమార్ తో బీజేపీ అధ్యక్షులు భేటీ.

కొత్తూరు ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ ) రాష్ట్ర కుటుంబ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యాకుమార్ యాదవ్ స్వగృహంలో మంగళ వారం భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు మర్యాదపూర్వకం కలిశారు.జిల్లా లో పార్టీ పరిస్థితుల పై కొద్ది సేపు చర్చించారు.పార్టీ అభివృద్ధి కి తీసుకొంటున్న చర్యలను మంత్రికి వివరించారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ ను జిల్లాలో పర్యటించాలనిసిరిపురం ఈ సందర్బంగా కోరారు. అందుకు ఆయన అంగీకరించినట్లు సిరిపురం కార్యాలయవర్గాలు వెల్లడించాయి. మంత్రి సత్యాకుమార్ ను సిరిపురం దుస్సాలువతో కప్పి సన్మానించారు.

## శ్రీకాకుళం గ్రామ సంక్షేమం మరియు రక్షణ కమిటీలు బలోపేతం కావాలి.

**: కేసలి అప్పారావు**




శ్రీకాకుళం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్:

బాలల సంక్షేమం మరియు రక్షణ విషయంలో గ్రామ ,వార్డ్ సంక్షేమం మరియు రక్షణ కమిటీలు కీలక పాత్ర పోషించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు.ఈ రోజ శ్రీకాకుళం జిల్లాలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలలహక్కుల మిషన్ వాత్సల్య సిబ్బంది మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు తో ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ నెంబర్ : 1 మీద సమావేశంలో భాగంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ గ్రామ/వార్డ్ లో జీవో ద్వారా ఏర్పాటు చేసిన 11 మంది తో కూడుకున్న కమిటీ క్షేత్ర స్థాయి లో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వివరాలు సేకరించి వాటిని పరిష్కరించే దిశగా అన్ని శాఖల సమన్వయంతో అడుగులు ముందుకు వేయడానికి కమిటీలు బలోపేతం కావాలని కోరారు. కమిటీ యొక్క విధులు,విధానాలు,బాధ్యతలు మీద తరుచుగా శిక్షణా కార్యక్రమాలను,అవగాహన సదస్సులను మండల,జిల్లా స్థాయిలో నిర్వహించాలని తెలిపారు.బాల కార్మికులు,భిక్షాటన లేకుండా,బాల్య వివాహాలు జరగకుండా,బడి బయట బాలలు లేకుండా,అనాధ,దివ్యాంగ పిల్లలకు చేయూత, బాలలపై అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా,బాలల వలసలు నివారణ, బాలల హక్కుల పరిరక్షణ కోసం వారి భద్రత కోసం నిరంతరం పర్యవేక్షణ చేసి బాలలకు కోసము రూపొందించబడిన చట్టాలను పథకాలను వారికి చెరువుగా ఉండే విధంగా చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని బాలల స్నేహ పూర్వక రాష్టంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర,జిల్లా మరియు గ్రామ బాలల సంక్షేమ రక్షణ కమిటి లు పాటుపడాలని అందరికీ అవగాహన కల్పించాలని ముఖ్యంగా మహిళా సంరక్షణ కార్యదర్శి కీలక పాత్ర పోషించాలని అప్పారావు తెలిపారు. అలాగే శ్రీకాకుళం బస్ స్టాండ్ లో గల తల్లిపాలు కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రమణ మరియు సిబ్బంది పాల్గొ

# ఈనెల 3న రుణాలు పొందే లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కశింకోట ఏప్రిల్ 1, మేజర్ న్యూస్

ఈనెల 3 న గురువారం ఉదయం 9 గంటల నుండి కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, బ్రాహ్మణ, రెడ్డి, వైశ్య, ఈ బీసీ, కాపు కార్పొ ోంషన్ ద్వారా రుణాలు పొందుటకు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో వివి రవికుమార్ మంగళవారం తెలిపారు. మండలంలోని 27 పంచాయతీల లో వివిధ రకాల యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సబ్సిడీపై రుణాలు పొందుటకు బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు లబ్ధిదారులు మూడు సెట్లు ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ, ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, వాహనాలకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులు లైసెన్సులు మూడు సెట్లు కాపీలతో హాజరవ్వాలని ఎంపీడీవో ఉదయకుమార్ కోరారు.

## గోకులం షెడ్డులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కొణతాల



కశింకోట, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్బీ

మండలంలోని ఎన్జీ పాలెం, త్రిపుర వాణి పాలెంలో పశువులు తాగటానికి నీటి తొట్టెలు, గోకులం షెడ్డులు నిర్మాణానికి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం రైతులతో ఎమ్మెల్యే కొలతల మాట్లాడుతూ కోటమే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి తులసి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గొంతిన శ్రీనివాసరావు,కాయల మురళీధర్, మండల స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, ఏ పీ డి మణికుమార్, ఎంపీడీవో రవికుమార్ ఎన్.ఆర్.ఈజీ.ఎస్ ఏపీవో శ్రీనివాస్ రావు టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## పనిచేయని చేతి పంపు...



నరసన్నపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ వద్ద ఉన్న చేతి పంపు గత కొన్ని నెలలుగా పని చేయకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని స్థానిక వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న వేసవి తీవ్రత దృష్ట్యా చేతి పంపు మరమ్మతులు వెంటనే నిర్వహించాలని గ్రామపంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అవసరాలకు అత్యంత ఉపయోగరమైన చేతిపంపును మరమ్మతులు చేయడం వలన వీధివాసులకు నీటి కొరత లేకుండా ఉంటుందని తక్షణమే మరమ్మత్తులు నిర్వహింప చేయాలని అధికారులకు వేడుకుంటున్నారు.

# మీ సేవలు చిరస్మరణీయం!

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.



అనకాపల్లి, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : అనకాపల్లి ఎస్.బి డీఎస్పీగా పదవీ విరమణ పొందిన బి.అప్పారావు, ఉషారాణి దంపతులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఘనంగా సత్కరించారు. పట్టణంలోని సన్ క్యాస్టల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో డీఎస్పీ కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు, స్నేహితులు, సహచరులు పాల్గొని ఆయన సేవలను ఘనంగా కొనియాడారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "మీ అంకితభావం, పట్టుదల, నిబద్ధత, విధేయత పోలీస్ శాఖకు గొప్ప మార్గదర్శకమని, మీరు సమర్థవంతంగా నిర్వహించిన విధులు మా అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయి," అని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబంతో ఆనందంగా గడపాలని సూచించారు. పోలీస్ శాఖ నుంచి అవసరమైన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అప్పారావు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించి, అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించారని, ఆయన సమర్థత, నిబద్ధత, సేవాతత్పరత, నైపుణ్యాలను కొనియాడారు. జిల్లా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ, "మీరు పోలీస్ శాఖ లక్ష్యాలను నెరవేర్చడంలో అత్యుత్తమ కృషి ప్రదర్శించారు. మీ సహాయ సహకారంతో పోలీస్ శాఖకు గొప్ప పేరు తెచ్చారు," అని అన్నారు. పదవీ విరమణ పొందిన బి.అప్పారావు మాట్లాడుతూ "ఈ విధంగా ఘనంగా వీడ్కోలు పలకడం, సత్కరించడం మా జీవితంలో మరుపురాని సంఘటనని, పోలీస్ శాఖలో చేసిన సేవలను గుర్తుంచుకుని మా సేవలను స్మరించుకోవడం ఆనందదాయకం," అని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తో పాటు రిటైర్డ్ ఎస్పీ రవివర్మ, అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, మహిళా పోలీస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసు, ఏవో ఏ.రామ కుమార్, సిఐలు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, జిల్లాలోని ఇతర సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

# పేటలో థియేటర్లో సొగసు చూడ తరమా!

### - లోపించిన పరిశుభ్రత.- నాసిరకమైన తినుబండారాలు- అధిక ధరలకు విక్రయాలు . - కళ్ళెత్తి చూడని అధికారులు.



రసన్నపేట ఏప్రిల్ 1 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని సినిమా థియేటర్లలో నాసిరకమైన తినుబండారాలు అమ్మకం జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఎటువంటి ముద్రణాలేని నాసిరకమైన చిప్స్ 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు అమ్ముతూ బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారు . ఒక్కొక్క శీతల పానీయమునకు 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. పార్కింగ్ ఫీజు పేరిట ద్విచక్ర వాహనాలకు 20 రూపాయలు, కార్లకు 50 రూపాయలు వసూలు చేయడం విడ్డూరం. ఒక్కొక్క సినిమా టికెట్ను 150 రూపాయల వరకు విక్రయించడంతో భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. థియేటర్ పరిసరాలు, మరుగుదొడ్లు, థియేటర్ లోపల భాగాలలో కనీస పరిశుభ్రత లేకపోవడం కాన వస్తుంది . మరుగుదొడ్లు దుర్వాసనతో అపరిశుభ్రముగా ఉన్నాయి. ప్రేక్షకులకు ఎటువంటి సదుపాయాలు కల్పించకపోవడం అధిక ధరలకు టిక్కెట్లు తినుబండారాలు విక్రయిస్తూ, నాణ్యత కొరవడిన ఆహారపు పదార్థాలు అమ్ముతూ ఇష్టారాజ్యంగా దోపిడీ జరుపుతున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల పేరిట హడావుడి చేసి అందిన కాడికి దండుకోవడమే అధికారుల పని అని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సినిమా థియేటర్లను పరిశీలించవలసిన అధికారులు ఒక్కసారైనా తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని, యజమానులతో కుమ్మక్కై కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు బాధ్యత మరిచారని ప్రేక్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నరసన్నపేట పట్టణంలోని సినిమా థియేటర్ లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్లో చైత్రదీపిక ప్రతిభా ప్రదర్శన

### అభినందించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం ఏప్రిల్ 1 మేజర్ న్యూస్:తైవాన్లో ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగిన తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్లో నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల కృష్ణబ్బాయి గారి మనవరాలు కుమారి పి. చైత్రదీపిక భారత జట్టు తరపున పలు విభాగాల్లో ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభను కనబరిచింది.పెయిర్ (చైత్రదీపిక – కైవల్య) విభాగంలో బంగారు పతకం, ఇన్‌లైన్ విభాగంలో కాంస్య పతకం, కపుల్ డాన్స్ (చైత్రదీపిక – కైవల్య) విభాగంలో రజత పతకం సాధించి, భారతదేశం తరపున పోటీ ఇచ్చిన ఆరు దేశాలకు దీటుగా నిలిచి మూడు పతకాలు సాధించింది.ఈ సందర్భంగా పి. చైత్రదీపిక నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మర్యాదపూర్వకంగా కలిసి తైవాన్లో తన స్కేటింగ్ విజయాలను వివరించింది. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చైత్రదీపికను అభినందించి భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. నర్సీపట్నం చెందిన చైత్రదీపిక తైవాన్లో రోలర్ స్కేటింగ్లో పతకాలు సాధించడం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణం అని చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా మన నర్సీపట్నం కూడా గుర్తింపుని కొనియాడారు.నర్సీపట్నంలో స్కేటింగ్ రింగ్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడాకారులు ఉన్నారని స్పీకర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. వ్యాపారవేత్తలు సి.ఎస్.ఆర్ గ్రాంట్ ద్వారా క్రీడాకారుల ఆట స్థలాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు ఒక శాతం కేటాయించి ప్రోత్సహించాలని కోరారు.చైత్రదీపిక తన అసాధారణ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు కీర్తి తెచ్చింది. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు.